సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
18 వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
ఆదివారం 26 జనవరి 2025 పేజీలు : 13

# ప్రభుత్వ పథకాలకు శ్రీకారం



- ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి సంక్షేమ పథకాలు అట్టహాసంగా ప్రారంభించాలి
- జిల్లా అధికారులను ఆదేశించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



3లో

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నఅధికారులు.

ప్రజా పాలనలో రాజకీయాలకతీతంగా

# సంక్షేమ పథకాలు

- అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
- నేటి నుండి 4 సంక్షేమ పథకాలు ప్రారంభం
- రైతు ఋణ మాఫీకి కట్టుబడి ఉన్నాం
- మహేశ్వరం నియోజకవర్గంలో10 కోట్లతో అభివృద్ధి పనులకు ప్రారంభం, శంకుస్థాపనలు
- రవాణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్



కందుకూరు/మహేశ్వరం/ జల్‌పల్లి/ బాలాపూర్ , మేజర్ న్యూస్ ( జనవరి 25): ప్రజా పాలనలో రాజకీ యాల కతీతంగా ప్రజా సంక్షే పథకాలు అందిస్తున్నామని రవాణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని ఆర్కేపురం, మీర్‌పేట్, బండంగ్‌పేట్ కార్పోరేషన్లు, తుక్కు గూడ మున్సిపాలిటీ, మహేశ్వరం. కందుకూరు మండ లాలలో 10 కోట్లు ప్రత్యేక అభివృద్ధి నిధులతో మిగతా 2లో

ప్రజలకు మేలు చేయడమే

# నా జీవిత లక్ష్యం

- నాకు ఎలాంటి ఆశలు లేవు - శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (జనవరి 25)ః ప్రజలకు మేలు చేయడమే నా జీవిత లక్ష్యం, నాకు ఎలాంటి ఆశలు లేవని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. శనివారం మోమిన్ పేట్ ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కింద 42 మంది లబ్ధిదారులకు 42,04,873 విలువ గల చెక్కులు, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 19 మంది లబ్ధిదారులకు 8 లక్షల 20 వేల చెక్కులను పంపిణీ చేశారు. అదేవిధంగా 1.69 కోట్ల నాబార్డు వారి ఆర్థిక సహాయంతో నిర్మాణం చేపట్టిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాము, కార్యాలయాన్ని స్పీకర్ ప్రారంభించారు. మిగతా 3లో



అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

మన ప్రజాస్వామ్యం...

# ప్రపంచంలోనే అతి పెద్దది

- రాజ్యాంగం అందించిన ఓటు ఆయుధం లాంటిది
- ఓటు హక్కు వినియోగించుకొని మంచి నాయకులను ఎన్నుకోవాలి
- 18 ఏళ్ల నిండిన యువత ఓటరుగా నమోదు అవ్వాలి
- ప్రతి ఎన్నికల్లో విధిగా ఓటు వేసేందుకు ముందుకు రావాలి
- 15వ జాతీయ ఓటరు దినోత్సవం కార్యక్రమంలో కలెక్టర్ నారాయణరెడ్డి





రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి 25) : ఓటరుగా నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరు బాధ్యతగా ప్రతి ఎన్నికల్లో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. 15వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని ముందుగా భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ గారి సందేశం వినిపించారు. మిగతా 2లో

దివ్య నగర్‌లో భారీ పోలీసు బలగాల మధ్య

# హైడ్రా కూల్చివేతలు



3లో

- హైడ్రా కూల్చివేతలను అడ్డుకున్న స్థానికులు, హైడ్రాకు వ్యతిరేకంగా నినాదాలు
- హైకోర్టు ఆదేశాలను సహితం లెక్కచేయకుండా ప్రహరీ గోడ గేటు కూల్చివేసి కోట్ల రూపాయల నష్టం చేశారు : నల్ల మల్లారెడ్డి
- హైడ్రాకు మద్దతుగా స్థానికులు ఫ్లెక్సీతో హైడ్రా జిందాబాద్ అంటూ నినాదాలు

76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు



మంచాల మండల ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, మాజీ ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, శ్రేయోభిలాషులకు 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు.

ఎండీ అర్షద్ డిప్యూటీ తహశీల్దార్
ఎం. శ్రీనివాస్ రెడ్డి సీనియర్ అసిస్టెంట్
రమేష్ ఆర్ ఐ
నాగరాజు జూనియర్ అసిస్టెంట్

ఎంవివి ప్రసాద్, తహశీల్దార్, మంచాల మండలం, రంగారెడ్డి జిల్లా

తహసీల్దార్ కార్యాలయం & సిబ్బంది
మంచాల మండలం, రంగారెడ్డి జిల్లా

ప్రజా పాలనలో రాజకీయాలకతీతంగా

# సంక్షేమ పథకాలు







**మొదటిపేజీ తరువాయి...** శుక్రవారం వివిధ అభివృద్ధి పనులకు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డితో కలిసి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అనంతరం కందుకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ....డిసెంబర్ 3నధికారంలోకి వచ్చి 9 న ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, ఆరోగ్య భీమా 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచామన్నారు. గ్రామీణ ప్రాంతంలో అనేక కుటుంబాల విద్యుత్ గృహ వినియోగదారులకు 200 ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. మహిళలకు 500 లకు గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం 7 లక్షల కోట్ల అప్పులతో ఆర్థిక విధ్వంసం చేసిన ప్రజా ప్రభుత్వంలో ఉద్యోగులకు 1 వ తేదిన జీతాలు చెల్లిస్తున్నామని, 13 నెలలో 55,143 ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. క్రమ శిక్షణగల కాంగ్రెస్ పార్టీలో విద్యార్థి దశనుండి తెలంగాణ రాష్ట్రంలో సేవలు అందించే భాగ్యం ప్రజలు కల్పించారని అన్నారు. గత ప్రభుత్వంలో లక్ష రూపాయల రైతు ఋణమాఫీ చేయడానికి 10 సంవత్సరాలు పట్టిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 2100 కోట్లతో రైతులకు 2 లక్షల రైతు ఋణమాఫీ చేశామన్నారు. మిగిలిన రైతులకు ఋణమాఫీ చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అర్హులైన వారందరికి రేషన్ కార్డులు అందిస్తామని, త్వరలో రేషన్ షాపులలో సన్నబియ్యం ఇవ్వటం జరుగుతుందన్నారు. ఇళ్లులేని పేద లందరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని దళితులు,గిరిజనులకు 6 లక్షలు, ఇతరులకు 5 లక్షలు ఇస్తామని, భూమి లేని నిరుపేదకు సంవత్సరానికి 12 వేల రూపాయల ఇందరమ్మ భరోసా అందిస్తామన్నారు. వ్యవసాయానికి యోగ్యమైన భూమి ఎన్ని ఎకరాలు ఉన్నరైతు భరోసా వస్తుందని, పామ్‌ల్యాండ్, గుట్టలు, వెంచర్లు గల భూములకు రైతు రాదని తెలిపారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులను గెలిపించడానికి కృషి చేస్తామని, నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పని చేయాలని మంత్రి సూచించారు.

ఆర్కేపురంలో బంగన్‌పేట్‌లో రూ.3.67 కోట్లతో అభివృద్ధికి శంకుస్థాపనలు. జల్‌పల్లి మున్సిపల్‌లో రూ.65.10 లక్షలు, తుక్కుగూడలో సీసీ రోడ్లు,అండర్ డ్రైనేజీలకు శంకుస్థాపన, కమ్యూనిటీ భవనం ప్రారంభం, కందుకూరులో రూ.1 కోటి 63 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, సీనియర్ నాయకులు దేప బాస్కర్‌రెడ్డి, ఎల్మటి అమరేందర్‌రెడ్డి, బడంగ్‌పేట్ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి, తెలంగాణ ప్రచార కమిటీ సభ్యులు ఏనుగు జంగారెడ్డి, సామిడి గోపాల్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి,జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి, తుక్కుగూడ మున్సిపల్ చైర్‌పర్సన్ బరిగెల హేమలత రాజు గౌడ్, జల్‌పల్లి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్లా సాధి, వైస్ చైర్మన్ ఫర్హాన్ నాజ్, యూసుఫ్ పటేల్, షేక్ జాహంగీర్, లక్ష్మీనారాయణ, కొడల్ యాదవ్, యాదగిరి. మాస్న రవి, యూసుఫ్ ఖాద్రి, కృష్ణ నాయక్, వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, ఎండి అఫ్జల్ బేగ్, సరికొండ మల్లేష్, యూత్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ గౌడ్, పంబాల విష్ణువర్ధన్‌రెడ్డి,ఢిల్లీ శ్రీధర్, పాండు గౌడ్, శివకుమార్ గౌడ్, పద్మ శివయ్య, భావనసుధాకర్, రాజమోని రాజు, ముద్ద పవన్, కవిత బాల్‌రెడ్డి, మౌనిక శ్రీశలైం, బాలమణి, బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మన ప్రజాస్వామ్యం...

# ప్రపంచంలోనే అతి పెద్దది

**మొదటిపేజీ తరువాయి...** 15వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మన భారత దేశం ప్రపంచంలోనే అతి పెద్దదైన ప్రజాస్వామ్య దేశమని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ ఎన్నో దేశాలకు దిక్సూచియై వెలుగొంతున్నదని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఎంతో విలువైన ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరు గుర్తించాలని, ఓటు హక్కు విలువ మనతోపాటు, మన కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, మన తోటి వారికి తెలియజేయలన్నారు. పద్దెనిమిది సంవత్సరాలు నిండిన వారందరూ ఓటరుగా నమోదు కావడంతో పాటు, యువత ఎన్నికల్లో విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. మన చేతిలో ఉన్న ఓటు అనే ఆయుధాన్ని సద్వినియోగం చేసుకొని మంచి పాలకులను ఎన్నుకోవడం ద్వారా మన పరిస్థితులు బాగుంటాయని అన్నారు. మన ఓటును తాత్కాలిక ప్రలోభాలకు లొంగకుండా సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. మన భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికల్లో మనమం దరం బాధ్యతగా పాల్గొని ఓటుహక్కు వినియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్లు వై.కీరవాణి, డి.శ్రీదేవి, తులసి, కె.నాగచంద్రిక దేవిలను కలెక్టర్ సత్కరించారు. ప్రజాస్వామ్యంలో ఓటర్ల పాత్ర అనే అంశంపై నిర్వహించిన వ్యాస రచన పోటీలో పాల్గొని విజేతలుగా నిలచిన విద్యార్థులైన 10వ తరగతి విద్యార్థులు అశ్విని బాయి, ఎ.స్పోహిత్, సద్దాం ఖాన్‌లకు, ఎన్నికల్లో పని చేసిన 8 నియోజకవర్గాల బిఎల్ఓలకు కలెక్టర్ అవార్డులను అందజేశారు. యువ ఓటర్లుగా తమ పేర్లను నమోదు చేసుకున్న పోలే మానస, దూస కీర్తన, ఎమ్.దివ్య, కంబం ఉదయ్ కుమార్, గోల్కొండ రామకృష్ణ, భరత్, కేతవత ఆకాష్‌లకు ఓటర్ కార్డులను అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ 'భారత దేశ పౌరులమైన మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ప్రశాంతి ఎన్నికల వైభవాన్ని నిలబెడతామని మతం, కులం వర్గం, భాష ఎటువంటి ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు చేస్తామని' వివిధ శాఖల అధికారులు, సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, జిల్లా గ్రామీణాభివృద్ధి పిడి మరియు స్వీప్ నోడల్ అధికారి శ్రీలత, అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు, ఎన్.సి.సి. విద్యార్థులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరామర్శ



బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 25): మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ యువజన అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో ప్రమాదానికి గురికాగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కృష్ణన్న గారి లక్ష్మారెడ్డి బడంగ్‌పేట్ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి ఆయనను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మనోధైర్యం కోల్పోవద్దని ధైర్యంగా ఉండాలని సూచనలు ఇచ్చారు.

# ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

- 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలి
- జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీని ప్రారభించిన తహసీల్దార్ జగదీశ్వర్




జిల్లెడ్ చౌదరిగూడెం, జనవరి 25,(మేజర్ న్యూస్):జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లెడ్ చౌదరిగూడెం మండల కేంద్రంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం నాడు మండల కేంద్రంలో స్థానిక తహసీల్దార్ జగదీశ్వర్ జండా ఊపి ర్యాలిని ప్రారభించారు. ర్యాలి అనంతరం ముఖ్య కూడలిలో ఏర్పాటు చేసిన సమావేశంలో తహసీల్దార్ జగదీశ్వర్ మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని అన్నారు. ఓటు హక్కు మనకు రాజ్యాంగం కల్పించిన జన్మ హక్కు లాంటిదని, ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియో గించు కోవాలని చెప్పారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియో గించుకుని నీతి నిజాయితీగా నిష్పక్షపాతంగా ప్రజాస్వామ్యం ను కాపాడే బాధ్యత పౌరులపై ఉందని అన్నారు. పౌరులందరు ప్రజాస్వామ్యం ను కాపాడే విధంగా ఓటు హక్కును వినియోగించు కొని రాష్ట్ర అభివృద్ధికి, దేశాభివృద్ధికి పాటుపడాలని పేర్కొన్నారు. ఓటు హక్కు పౌరుల ప్రాథమిక హక్కు అని ప్రతి ఒక్కరు ఓటును వినియోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు వజ్రాయుధం లాంటిదని అన్నారు. ఓటు హక్కును రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు అని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు. ఓటు హక్కు ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తహసీల్దార్ భాస్కర్, గిర్దవర్ శ్రీనివాస్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది రామస్వామి, వెంకటేష్, ప్రవీణ్, రాజు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంజాపూర్ ప్రభుత్వ పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జనవరి 25) :తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో ఇంజాపూర్ గ్రామంలో గల జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన భవనాన్ని శనివారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యాసంస్థలు కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా ఉన్నాయన్నారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాం రెడ్డి, వైస్ చైర్మన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్ ,బొక్క రవీందర్ రెడ్డి ,బొక్క శ్రీలతగౌతమ్ రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మేలు చేయడమే నా జీవిత లక్ష్యం



స్థానిక గ్రామస్తులతో మాట్లాడుతున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో స్పీకర్ మాట్లాడుతూ...పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం అహర్నిశలు పని చేస్తానన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల్లో లబ్ధి చేకూర్చేందుకు చర్యలు తీసుకుంటానని శాసనసభ సభాపతి హామీ ఇచ్చారు. వికారాబాద్ జిల్లా అభివృద్ధితో ప్రజలకు సేవ చేయడమే ధ్యేయమని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు జిల్లాకు 950 కోట్ల నిధులను మంజూరు చేయడం జరిగిందని, మోమినిపేట్ మండలానికి 44 కోట్ల 56 లక్షల నిధులు విడుదల చేయడం జరిగిందని ఆయన తెలిపారు. గ్రామాల్లో ఇండ్లు లేని ప్రతి పేదవాడికి ఇంటి నిర్మాణాలు చేసుకునేందుకు వికారాబాద్ నియోజకవర్గానికి 12 వేల ఇండ్లు మంజూరు అయ్యాయని, మరో విడతలో కూడా ఇంకా ఇల్లు మంజూరు చేసి అర్హులైన ప్రతి ఒక్కరు లబ్ధి పొందేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు నియోజక వర్గంలో ఇంటి స్థలం లేని వారిని గుర్తించి స్థలంతో పాటు ఇంటి నిర్మాణం చేపట్టుకునేందుకు ఆర్థిక సహాయం అందజేస్తామని ఆయన తెలిపారు. సాగు యోగ్యంలో ఉన్న ప్రతి ఎకరాకి రైతు భరోసా కింద రెండు దఫాలుగా 12 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని జనవరి 26 నుండి రైతుల ఖాతాల్లోకి జమ చేయడం జరుగుతుందని స్పీకర్ ఈ సందర్భంగా తెలిపారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని, అభివృద్ధి దిశగా అందరము కలిసి ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. జిల్లాలో పారిశ్రామిక రంగాలను నెలకొల్పి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కృషి చేస్తానని స్పీకర్ తెలిపారు. జిల్లాలోని అనంతగిరి అటవీ ప్రాంతంలో 1000 కోట్ల వ్యయంతో పర్యాటక రంగంగా తీర్చిదిద్దుతానని, ఆ దిశగా అడుగులు వేయడం జరుగుతుందని స్పీకర్ తెలిపారు. జిల్లాలోని చెరువులను గుర్తించి వాటి అభివృద్ధి దిశగా నే పర్యాటక రంగంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో కులాలకు అతీతంగా 25 ఎకరాల విస్తీర్ణంలో 250 కోట్ల వ్యయంతో సమీకృత పాఠశాలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని స్పీకర్ ఈ సందర్భంగా తెలిపారు. ఇప్పటికే జిల్లాలో వైద్య



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న స్పీకర్

సదుపాయాలను మెరుగుపరిచేందుకు గాను ఆసుపత్రులనుబలోపేతం చేస్తూనే, వైద్య కళాశాలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. పంచాయతీరాజ్ రోడ్లను అభివృద్ధి చేసేదిశగా 250 కోట్ల నిధులను మంజూరు చేయడం జరిగిందని స్పీకర్ ప్రసాద్ కుమార్ తెలిపారు. జిల్లాలోని నాలుగు అతి ముఖ్యమైన రహదారులకు 10 వేల కోట్ల నిధుల మంజూరి నిమిత్తం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు రూపొందించడం జరిగిందని స్పీకర్ తెలిపారు. అనంతరం మల్లారెడ్డి గూడ, చక్రం పల్లిల్లో 20 లక్షల చొప్పున నిర్మించే గ్రామపంచాయతీల భవన నిర్మాణ పనులకు స్పీకర్ శంకుస్థాపనలు గావించారు. ముందుగా మోమిన్ పేట మండల కేంద్రంలోని పద్మావతి పల్లె సినిమా పాఠశాల క్రికెట్ ప్లే గ్రౌండ్ ను స్పీకర్ ప్రారంభించి బ్యాటింగ్, బౌలింగ్ చేశారు. ఈ కార్యక్రమాల్లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి అధ్యక్షులు కొత్త కురుమ సత్తయ్య, డైరెక్టర్ అంజిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ రామచంద్ర రెడ్డి,మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నరోత్తంరెడ్డి, జిల్లా సహకార అధికారి నాగలింగా చారి తహసిల్దార్ మనోహర్ చక్రవర్తి, ఎంపిడిఓ విజయలక్ష్మి, సీఈవో శేఖర్, హెల్ప్ ఆల్ సొసైటీ చైర్మన్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

# ప్రభుత్వ పథకాలకు శ్రీకారం

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 25):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ళు, ఆహార బద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు, ఆత్మీయ బరోస పథకాలకు ఆదివారము శ్రీకారమ చుట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శనివారము రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ఆదివారం నుండి శ్రీకారం చుట్టడం జరుగుతోందని కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి, సంక్షేమ పథకాల అమలు కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ప్రతిష్టాత్మక నాలుగు సంక్షేమ పథకాల అమలు కోసం చేపట్టాల్సిన చర్యల గురించి తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు దిశానిర్దేశం చేశారు. సంక్షేమ పథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రతి మండలంలో ప్రజాప్రతినిధులను సంప్రదించి వారి సూచన మేరకు ఒక గ్రామం చొప్పున ఎంపిక చేసుకోవాలన్నారు. ఎంపిక చేసిన ప్రతీ గ్రామంలోనూ పథకాల ప్రారంభోత్సవానికి పక్కాగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎలాంటి తప్పిదాలు, గందరగోళానికి తావు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఫ్లెక్సీ, సౌండ్ సిస్టం, మైకు వేదిక, షామియానా, తాగునీరు వంటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లను చేయాలన్నారు. ప్రజాప్రతినిధులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించాలని, మధ్యాహ్నం ఒంటి గంటకు సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టాలన్నారు. ఎంపిక చేసిన గ్రామంలోనే నాలుగు పథకాల అమలును ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. ముందుగా ముఖ్యమంత్రి సందేశంతో కూడిన వీడియోను ప్రదర్శించాలన్నారు. ఒక్కో పథకానికి గాను ప్రత్యేకంగా ఒక్కో బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆహార భద్రత కార్డులకు తహసీల్దార్ నేతృత్వంలో, ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఎంపీడీఓ ఆధ్వర్యంలో, రైతు భరోసాకు మండల వ్యవసాయ అధికారి నేతృత్వంలో, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి గాను ఏ.పీ.ఓ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను నియమించాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారులు ఓవరాల్ ఇంచార్జీలుగా వ్యవహరిస్తూ నాలుగు సంక్షేమ పథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతం అయ్యేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శనివారం

గ్రామాలకు వెళ్ళడానికి ముందే ఆయా పథకాలకు సంబంధించిన లబ్దిదారుల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జాబితాలో నూటికి నూరు శాతం అర్హులు మాత్రమే ఉండేలా సరి చూసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అనర్హులు ఉండకూడదని అన్నారు. ప్రజాపాలన గ్రామ సభల సంధర్భంగా వచ్చిన దరఖాస్తులను సైతం పరిశీలించి, ఆయా పథకాల కింద అర్హుల పేర్లను జాబితాలో చేర్చాలని, పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలోనే వారికి కూడా పథకాల మంజూరీకి సంబంధించిన ప్రొసీడింగ్స్ అందించాలని కలెక్టర్ సూచించారు. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా తప్పనిసరి లబ్ది చేకూరేలా చొరవ చూపాలని అన్నారు. అదే సమయంలో అనర్హులకు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి విమర్శలు, ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా చూడాలన్నారు. టెలీ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు సుదీర్,లింగ్యా నాయక్ , ట్రైనీ కలెక్టర్ ఉమా హారతి, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకేర్ ప్రసాద్, డి ఆర్ డి ఎ శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.




వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు.

## దివ్య నగర్‌లో భారీ పోలీసు బలగాల మధ్య

# హైడ్రా కూల్చివేతలు



హైడ్రా కూల్చివేతల దృశ్యం.

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 25):** పోచారం మున్సిపాలిటీ కాచవాని సింగారం పరిధి దివ్యానగర్‌లో హైడ్రా అధికారులు రోడ్డుకు అడ్డంగా నిర్మించిన ప్రహారి గోడలు, గేట్లను భారీ పోలీసు బందోబస్తీ మధ్య శనివారం కూల్చివేతలు చేపట్టారు. గత 20 ఏళ్ళ క్రితం దివ్యానగర్ పేరుతో గ్రామ పంచాయితీ లే అవుట్ చేసి చుట్టు ఉన్న లింక్ రోడ్లకు అడ్డంగా ప్రహారి గోడ నిర్మించడంపై దివ్యానగర్ సింగరేణియన్స్ వెల్ఫేర్ సొసైటీ, స్థానిక కాలనీల ప్రజలు హైడ్రాకు పిర్యాదు చేయడంతో ఈ నెల 8న హైడ్రా కమిషనర్ రంగనాథ్ అక్కడి గేటెడ్ కాలనీగా వివిధ కాలనీలకు ఉన్న లింక్ రోడ్లకు అడ్డంగా ప్రహారి కట్టడం పై విచారణ చేశారు. దీనితో శనివారం ఉదయం హైడ్రా సిబ్బంది, భారీ పోలీసు బందోబస్తీ మధ్య నల్ల మల్లారెడ్డి నివాసం ముందు నుండి తిరమల్ నగర్ రోడ్డుకు అడ్డంగా నిర్మించిన ప్రహారి గోడను, కాచవాని సింగారం మహేశ్వరి కాలనీ, సుప్రభాత్ కాలనీలకు ఉన్న గేట్లు ప్రహారి గోడలను జేసిబిల సహాయంతో కూల్చివేతలు చేశారు. మల్లారెడ్డి నివాసం వద్ద స్థానికులు కూల్చివేతలను అడ్డుకునే ప్రయత్నం చేశారు. వారిని పోలీసులు అదుపు చేశారు. మల్లారెడ్డి సామ్రాజ్యంలో హైడ్రా కూల్చివేతలతో ఇరు మున్సిపాలిటీలోని అక్రమార్కులలలో భయం మొదలైనట్లు అయిందని చెప్పవచ్చును.

**హైడ్రాకు మద్దతుగా స్థానికులు ర్యాలీ నినాధాలు**

నల్ల మల్లారెడ్డి రొడ్డలకు అడ్డంగా నిర్మించిన ప్రహారి గోడలను, గేట్లను కూల్చివేస్తుండడంతో హైడ్రాకు మద్దతుగా బ్యానర్ పట్టుకొని కొంత మంది వ్యక్తులు జిందాబాద్ హైడ్రా అంటూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కమిషనర్ రంగనాధ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**హైకోర్టు ఆదేశాలను సహితం లెక్కచేయకుండా హైడ్రా కూల్చివేతలు చేయడం అన్యాయం - నల్ల మల్లారెడ్డి**



హైడ్రా కూల్చివేతలను అడ్డుకున్న స్థానికులు.

దివ్యానగర్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హైకోర్టులో రెండు రిట్ పిటీషన్లు వేయడం జరిగిందని, హైకోర్టు రిట్ పిటేషన్ నంబర్ 713/2025, రిట్ పిటీషన్ నంబర్ 392/2025 ఆర్డర్ ప్రకారం ప్రైవేటు ఆస్తులు అయినందున ముందు నోటీసులు ఇచ్చి సంబంధిత ప్రజల సమక్షంతో విచారణ చేసి 4 వారాలలోపు పూర్తి చేయాలని ఉన్నప్పటికి అవేమి పట్టించుకోకుండా ఈ నెల 23న హైడ్రా కార్యలయంలో హియరింగ్‌కు పిలిచారని ఆయన తెలిపారు. అక్కడా కమిషనర్ ఏకపక్షంగా వ్యవహరించి పర్సనల్ హియరింగ్‌ను పబ్లిక్ హియరింగ్‌గా మార్చారని ఆరోపించారు. తన నివానం వద్ద రక్షణ కోసం తన పట్టా భూమిలో కట్టుకున్న గోడను కూల్చిడమేమిటని, 2006లో కాచవాని సింగారం గ్రామ పంచాయితీ అనుమతుల మేరకు కాలనీ ప్రజల రక్షణకు, ప్లాట్ల రక్షణకు ప్రహారి గోడ నిర్మించడం జరిగిందని తెలిపారు. హైడ్రా అధికారులు ఏకపక్షంగా కోర్టు అనుమతులు ఉన్నా అక్రమంగా అన్యాయంగా కూల్చివేతలు చేపట్టి కోట్ల రూపాయాల నష్టం చేశారని, దీనిపై న్యాయ పోరాటం చేస్తామని అన్నారు.




హైడ్రాకు మద్దతుగా స్థానికులు ఫ్లెక్సీతో హైడ్రా జిందాబాద్ అంటూ నినాదాలు.

# నాయకులుగా ఉన్నా-లేకున్నా ప్రజలకు సేవలందించాలి

▸▸ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ▸▸కౌన్సిల్ సభ్యులకు ఆత్మీయ వీడ్కోలు






జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 25):ఐదేళ్లపాటు ప్రజా సేవకు అంకితమైన కౌన్సిల్ సభ్యులు, నాయకులుగా పదవులు ఉన్న, లేకున్నా ప్రజలకు సేవలందించడంలో ముందుండాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ కౌన్సిల్ సభ్యుల పదవీకాలం ముగియడంతో మున్సిపల్ కమిషనర్ బి వెంకట్రామ్ అధ్యక్షతన శనివారం మున్సిపల్ కార్యాలయంలో జల్ పల్లి మున్సిపల్ కౌన్సిల్ సభ్యులకు ఆత్మీయ వీడ్కోలు, సన్మాన సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొని కౌన్సిల్ సభ్యులను ఘనంగా సన్మానించి, వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా కౌన్సిల్ సభ్యులు మాట్లాడుతూ. ఐదేళ్లపాటు ప్రజలకు సేవలు అందించడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవలందించామని, ప్రజా సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావడం సంతోషంగా ఉందన్నారు. ఇకముందు కూడా ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కో ఆప్షన్ సభ్యులు, కౌన్సిల్ సభ్యులు, వర్కింగ్ ప్రెసిడెంట్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

# మాలల స్మశాన వాటికలో బోరు, సిసి రోడ్లకు శంకుస్థాపన



బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 25): మహేశ్వరం నియోజకవర్గం పరిధిలో బాలాపూర్ గ్రామానికి సంబంధించిన మాలల స్మశాన వాటికల్లో శనివారం బోరు వేయించి సిసి రోడ్ సిసి రోడ్డును బాలాపూర్ ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్.సి.ఆర్.పి.ఎస్ సంఘం అధ్యక్షులు గుండె నాగార్జున బాబు మాట్లాడుతూ... స్మశాన వాటికలోని మౌలిక సదుపాయాల సమస్యలపై స్పందించి ప్రత్యేక చొరవ తీసుకొని సహకరించిన మాజీ వైస్ చైర్మన్ చిగురింత నరసింహారెడ్డికి ప్రభాకర్ రెడ్డికి ఈ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. స్మశాన వాటికలోని మౌలిక సదుపాయాల కోసం నిధులు కేటాయించిన బడంగ్పేట్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్ కి కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి ఎర్ర మహేశ్వరి జైహింద్ లకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధితోపాటు సంఘం అధ్యక్షులు గుండె నాగార్జున బాబు, ప్రధాన కార్యదర్శి గుండె రాఘవేంద్రబాబు, ఉపాధ్యక్షులు కొప్పుల వినయ్ కుమార్, దార్ల రామచందర్, బాలాపూర్ గ్రామ పెద్దలు దార్లా దయానంద్, నాలిక సూర్య ప్రకాష్, హనుమన్ల శంకరయ్య, గుండె గణేష్ బాబు, దార్ల ఆనందు, దార్ల పవన్ కుమార్, కొప్పుల శ్రీనివాసరావు, దార్ల సత్యనారాయణ, ఎం సీ శేఖర్, మర్రి చంద్రశేఖర్, మర్రి సాయి కాంత్, మర్రి సాయికుమార్, మర్రి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు,

## బాధిత కుటుంబీకులకు సిఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 25): మాడ్గుల మండలం నల్లజెర్వు గ్రామానికి చెందిన బాధిత కుటుంబీకులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శనివారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అంద జేసినట్లు నల్లజెర్వు కాంగ్రెస్ నాయకులు వడ్డేపల్లి నవీన్‌గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా మాడ్గుల మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, ఏఎమ్‌సి డైరెక్టర్ పల్లె జంగయ్యగౌడ్, మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూధిని కొండల్‌రెడ్డి, మసున విష్ణునేత, తదితరులతో కలిసి నల్లజెర్వుకు చెందిన మెట్టు యాదమ్మకు మంజూరైన 28వేల రూపాయలు, ఇదే గ్రామానికి చెందిన జంగయ్యకు మంజూరైన 13వేల 500 రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అందజేసినట్లు నవీన్‌గౌడ్ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల మూలంగా ఆధునిక వైద్యానికి నోచుకోని నిరుపేదల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత భరోసా నింపుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నాయకులు శేఖర్, రమేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నట్లు నవీన్‌గౌడ్ తెలిపారు.

# ఓటు హక్కు పౌరుల ప్రాథమిక హక్కు

కొందుర్గులో జాతీయ ఓటరు దినోత్సవం ర్యాలి : తహసీల్దార్ రమేష్‌కుమార్




కొందుర్గు, మేజర్ న్యూస్ ( జనవరి 25 ): ఓటు హక్కు పౌరుల ప్రాథమిక హక్కు అని తహసీల్దార్ రమేష్‌కుమార్ అన్నారు. శనివారం కొందుర్గు మండల కేంద్రంలో జాతీయ ఓటరు దినోత్సవం ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రమేష్‌కుమార్ మాట్లాడుతూ... మనకు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు ఎంతో అమూల్యమైనదని అన్నారు. ఓటు హక్కుతో దేశ భవిష్యత్తును నిర్ణయించవచ్చు అని పేర్కొన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో వైస్ఎంపిపి రాజేష్ పటేల్ ఉపాధ్యాయులు గోపీనాథ్, ఏడి రాజరత్నం, ప్రేమ్‌కుమార్, ఆర్ఐ శివకుమార్, శ్రీను,యాదయ్య, పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

తాహసీల్దార్ కె.గోపాల్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 25): ప్రజా స్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదని తహసీల్దార్ కె.గోపాల్ అన్నారు. 15 జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని శనివారం తహసీల్దార్ కె.గోపాల్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఓటు వజ్రాయుధం...అందుకే అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు అవసర మన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటుకున్న విలువ ఎంతో విలువైందన్నారు. అర్హులైన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిటీలు శేఖర్, రాజు, ఆర్.ఐ యాదగిరి,,శ్రీకాంత్, సీనియర్ అసిస్టెంట్ ,సిబ్బంది, ఉపాధ్యాయులు నోబుల్ హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్...




మణికొండ, మేజర్ న్యూస్(జనవరి 25): కెసిఆర్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ మణికొండ మున్సిపల్‌లో నిర్వహిస్తున్నామని బొమ్ము ఉపేందర్‌నాథ్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 31వ తేది శుక్రవారం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని, దీంట్లో పాల్గొనలనుకున్నవారు 28వ తేది రోజు చివరి రోజు అని తెలిపారు. రిజిస్ట్రేషన్ కి 5116రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. మరిన్ని వివరాల కోసం 97038 99933, 8309269046, 93469 24773, 7299090036 కి సంప్రదించాలని అన్నారు.

# చేవెళ్ల మున్సిపల్ నుంచి ఊరెళ్లను తొలగించాలి

-ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇచ్చిన గ్రామస్థులు



చేవెళ్ళ, మేజర్‌న్యూస్(జనవరి 25)ః చేవెళ్ల మున్సిపాలిటీలో మా ఊరెళ్ల గ్రామాన్ని కలిపితే తీవ్రంగా నష్టపోతామని శనివారం మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్ ఆధ్వర్యంలో మాజీ సర్పంచులు ఎండీ జహంగీర్, ఊరడి నర్సింలు, మాజీ ఉపసర్పంచ్ విఠలయ్య,వార్డు సభ్యులు, దాదాపు 300మంది గ్రామస్థులతో కలిసి చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... చేవెళ్ల మున్సిపాలిటీలో తమ గ్రామాన్ని విలీనం చేస్తున్నట్లు ఇటీవల వచ్చిన గెజిట్‌పై ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు. మా గ్రామాన్ని మున్సిపాలిటీలో కలపొద్దని గ్రామ ప్రజలంతా ఏకగ్రీవ తీర్మాణం చేయడం జరిగిందన్నారు. గ్రామంలో చాలా మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. గ్రామాన్ని మున్సిపాలిటీలో చేరిస్తే అత్యధిక ఇంటి టాక్సులతో పాటు జాతీయ ఉపాధి హామీ పనులు కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్‌లో విలీనం అయితే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్వయంపరిపాలనలో గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ ఉంటే సమస్యలు స్వయంగా అడిగే హక్కు ఉంటుందని, మున్సిపాలిటీలో కలిపితే ప్రజలు ప్రశ్నించే హక్కు కోల్పోతారని తెలిపారు. గ్రామం పేరే కనుమరగయ్యే అవకాశం ఉందన్నారు. చేవెళ్ల రెవెన్యూకు దూరంగా ఊరెళ్లను మున్సిపాలిటీలో నుంచి తొలగించాలని లేదంటే అమరణ నిరాహార దీక్షకు దికుతామని గ్రామస్థులు తెలిపారు.

# ఘనంగా సంగం ప్రశాంత్ పుట్టిన రోజు..



మణికొండ, మేజర్ న్యూస్(జనవరి 25)ః మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ నాయకులు సంగం ప్రశాంత్ పుట్టిన రోజు సందర్భంగా పుప్పాలగూడా మారుతినగర్‌లో బాబాయ్ సంగం శ్రీకాంత్, పిన్ని శిల్పా ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించి పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారం దూలిపాళ, ముఖ్య కార్యదర్శి గుట్టమీది నరేందర్, మహిళా అధ్యక్షురాలు రూపారెడ్డి, ముత్తంగి లక్ష్మయ్య, అందె లక్ష్మణ్‌రావు, ఏర్పుల కిరణ్, రామసుబ్బారెడ్డి, సుమ నళిని, షేక్ ఆరిఫ్, హుస్సేన్, శివ,తిరుపతి, బెన్ని, రేవంత్, శ్రీకర్, ఆదర్శ్, మనోజ్, అరుణ్, అనిల్, నితీష్, సంతోష్, గణేష్ పాల్గొన్నారు.

# రచ్చ రచ్చగా సాగిన తాండూరు కౌన్సిల్ సమావేశం

● దొంగల రాజ్యం అంటూ నిరసనకు దిగిన బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్స్



మున్సిపల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 25)ః తాండూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం నాడు జరిగిన మున్సిపల్ సమావేశం రచ్చ రచ్చగా సాగింది మున్సిపల్ చెర్మన్ స్వప్న అధ్యక్షతన జరిగిన సమావేశం కు ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి హాజరైనారు. ఈ సమావేశం దాదాపుగా ఐదు గంటల పాటు కొనసాగింది. సమావేశం లో ముప్పై మీటర్ల జాతీయ జెండా




ఏడాది పాటు ఖర్చుల నిమిత్తం కేటాహించిన తొమ్మిది లక్షల రూపాయలగురించి కౌన్సిలర్స్ చర్చించారు. సేఫ్టీ మెటీరియల్ కొనుగోలు కోసం ప్రవేశ పెట్టిన నలభై లక్ష ల రూపాయల అంశంను తొలగించాలని పలువురు కౌన్సిలర్స్ డిమాండ్ చేశారు. మున్సిపల్ నిధులను దుబారా చేశారని బి ఆర్ ఎస్ పార్టీ కి చెందిన కౌన్సిలర్స్ ఆందోళన కు దిగారు. అవినీతి కి పాల్పడుతున్నా చెర్మన్ కు ఎమ్మెల్యే మద్దతుగా నిలువడం ఏమిటీ అని వీరు ప్రశ్నించ్చారు. తమ పార్టీ కి చెందిన కౌన్సిలర్స్ మాట్లాడడానికి అవకాశం ఇవ్వనందున వైస్ చెర్మన్ దీప నర్సిములు, కౌన్సిలర్స్ శ్రీనివాస్ రెడ్డి, అసిఫ్, సంఘీత ఠాగూర్, తదితరులు నిరసన చేపట్టారు చెర్మన్ అసమర్ధత మూలంగా తాండూరు లో అభివృద్ధి జరుగ లేదు అని జరిగిన దానిలో పూర్తి గా అవినీతి ఉన్నదని అన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తాండూరు పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం అన్నీ చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కొందరు గిట్టని వారు లేని పోని ఆరోపణలు చేస్తున్నారని ఆయన అన్నారు.

# మండల ఏర్పాటుకు... మండల అభివృద్ధికి నిదర్శనమే సుధాకర్ రెడ్డి

● తాను మండల ఏర్పాటు చేయకుంటే నీకు అధ్యక్ష పదవే లేదు ● మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాందాస్ నాయక్, వెంకట్,రాజశేఖర్

చౌడాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 25)ః చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్పటి అశోక్ కుమార్ శుక్రవారం రోజు పత్రిక ప్రకటనలో చౌడాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డిని తాను ఇష్టం వచ్చినట్లు బూతులు మాట్లాడుతూ పదేండ్ల పాలనలో తన గ్రామాన్ని అభివృద్ధి చెయ్యలేదు అని విమర్శించడంతో శనివారం రోజు చౌడాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి రాందాస్ నాయక్, తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి మందిపల్ వెంకట్, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మఠం రాజశేఖర్ చౌడాపూర్ మండల కేంద్రంలో ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ... చౌడాపూర్ నూతన మండల కేంద్రాన్ని ఏర్పాటు చేయడంలో సుధాకర్ రెడ్డి పాత్ర అభినందనీయం. అంతేకాకుండా మండల కేంద్రంలో ఉన్న ప్రతిపక్ష నాయకులను, పార్టీ నాయకులను సమన్వయం చేస్తూ తాను చేసిన అభివృద్ధి వర్ణనాతితం ఆ అభివృద్ధిలో భాగంగానే నూతన మండల ఏర్పాటు కావడం ఆ మండలానికి మండలంలో ఉన్న నాయకులకు నూతన పదవులు రావడం తాను పెట్టిన భిక్షతోనే మండల ఏర్పాటులో



కాంగ్రెస్ పార్టీ కొత్త పదవి ఇవ్వడం ఆ పదవికి అధ్యక్షుడిగా నీవు ఎన్నిక కావడం ఆ విషయం మరిచిపోయి నీ ఇష్టానుసారంగా మాట్లాడడం నీకే సిగ్గుచేటు, మా పార్టీ అధ్యక్షులు విమర్శిస్తే ఆకాశం మీద ఉమ్మి వేస్తే మరల నీ మీద పడినట్టే అని మా పార్టీ అధ్యక్షుని విమర్శిస్తే ఊరుకోమని ఇక నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులను హెచ్చరించడం జరిగింది. మహేష్ రెడ్డి గత ప్రభుత్వంలో బీటీ రోడ్లను మంజూరు చేయించి ప్రొసీడింగ్ పత్రాలను కూడా అందించి శిలాఫలకాలను వేయించడం జరిగింది.ఎలక్షన్ కోడ్ రావడంతో ఆ పని కాస్త ఆలస్యం అవ్వడంతో మరల ఆ పనిని అధికారుల, కాంట్రాక్టర్లు చేయడంతో గత ప్రభుత్వంలో వేసిన శిలాఫలకాలను ధ్వంసం చేస్తూ మేము చేసినమని నూతన బీటీ రోడ్లకు శంకుస్థాపనలు చేస్తున్న మీరు అభివృద్ధి చేస్తున్నామ ని వీర్రవీగడం సిగ్గుచేటు అని అన్నారు.వడ్లకు బోనస్‌లు ఇవ్వకుండా ప్రతిపక్ష నాయకులను విమర్శిస్తూ బ్రోకర్ల ప్రవర్తిస్తున్నది కాంగ్రెస్ పార్టీ నాయకుల మా బిఆర్ఎస్ పార్టీ నాయకుడు సుధాకర్ రెడ్డి అ అని కాంగ్రెస్ పార్టీ నాయకులను హెచ్చరించడం జరిగింది. సీఎంఆర్ఎఫ్ చెక్కులు అనారోగ్యంతో అప్పుల పాలైన బాధితులకు ఇవ్వకుండా తెచ్చిపెట్టుకొని ఆ చెక్కుల కాలం అయిపోయిన తర్వాత ఇచ్చి బ్యాంకు లో డిపాజిట్ చేసుకుంటే ఆ బ్యాంకు మేనేజర్ కాలం చెల్లని చెక్కు అని మరల పిలిచి తనకు ఇవ్వడంతో ఆ బాధితుడి ఆందోళన చెప్పనక్కర్లేదు.మా పార్టీ అధ్యక్షుడు ప్రభుత్వము ఉండగా అలాంటి ఏమైనా తప్పులు చేసి ఉంటే ఒకటి చూపించండి మీలా అభివృద్ధిని మరిచి ప్రతిపక్ష నాయకులను విమర్శించడం తగదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల నర్సింలు,ఎల్పటి శివకు మార్, జుబేర్,ఎరుకలి కృష్ణయ్య,చేవ్వ రమేష్, విక్కీతిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరిలో జాతీయత భావాలు కలిగి ఉండాలి

● పిఎన్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్ ● హమాలీ కార్మికులకు పిఎన్పిఎస్ ఆధ్వర్యంలో సన్మానం

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 25)ః ప్రతి ఒక్కరిలో జాతీయత భావాలు కలిగి ఉండాలని పరిధి నియోజకవర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని స్వామి వివేకానంద విగ్రహం ప్రధాన చౌరస్తాలో ఉండడం గత కొన్ని రోజుల కిందట వాహనాలు తాగాలి మెట్లు కూలిపోవడం జరిగింది. కాగా మండల అమాలి సంఘం ఆధ్వర్యంలో వివేకానంద విగ్రహం చుట్టూ జాలితో వెల్డింగ్ చేయించి శుభ్రం చేశారు. దీంతో పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో హమాలి కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ... నేటి యువత ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు.



హమాలీ కూలీలను సన్మానిస్తున్న రాఘవేందర్ గౌడ్

హమాలి కార్మికుల సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు శివకుమార్ గౌడ్, మాజీ ఎంపీటీసీ మాల కృష్ణయ్య గౌడ్, పిఎన్పిఎస్ మండల అధ్యక్షుడు హరికృష్ణ, నాయకులు బాలకృష్ణ, శ్రీనివాస్, రవి, శివాజీ అమాలి యూనియన్ అధ్యక్షుడు చాపల రమేష్, కొత్తపేట రాములు, మరియు సభ్యులు జే అంజిలయ్య, అంజయ్య, చాపల ఎల్లయ్య, చాపల శేఖర్, చాపల అంజి, వెంకట్, గణేష్, లక్ష్మణ్, సాయిలు, చాపల రాములు, చాపల రమేష్, చాపల చిన్నయ్య, శేఖర్, గోపాల్, నర్సింలు, నర్సింలు, చాపల మైబు తదితరులు పాల్గొన్నారు.

## జుంటుపల్లి రామస్వామి ఆలయ హుండీ లెక్కింపు

● ఆదాయం రూ. 46,875 ఆదాయం

● ఈవో రాజేందర్ రెడ్డి



యాలాల మేజర్ న్యూస్ (జనవరి 24)ః మండలం పరిధిలోని ప్రసిద్ధిగాంచిన జుంటుపల్లి క్షేత్రంలో శ్రీసీతారామచంద్రస్వామి వారి హుండీని శనివారం లెక్కించారు, దేవాదాయ శాఖ పరిశీలకులు వికారాబాద్ శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయం ఈవో నరేందర్,ఆలయ ఈవో రాజేందర్ రెడ్డి ఆలయ అర్చకుల సమక్షంలో హుండీని లెక్కించగా రూ,46875 వేలు రెండు నెలలకు ఆదాయం వచ్చిందన్నారు.వచ్చిన ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి ఖర్చు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు వదిరాజ్ జోషి,ఆలయ చేర్మెన్ శ్యాంసుందర్ రావు,భక్తులు ఉన్నారు.

## రోడ్డు భద్రత వారోత్సవాలు

● ప్రాణాలు తీస్తున్న వేగం ● ఎస్ఐ గిరి




యాలాల మేజర్ న్యూస్ (జనవరి 25)ః మండలం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ గిరిన్న శనివారం లక్ష్మినారాయణపూర్ చౌరస్తాలో రోడ్డు భద్రత వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రోడ్డు సేఫ్టీ గురించి ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తెలుసుకోవాల్సిన బాధ్యత కలిగి ఉండాలన్నారు.అతి వేగంతో రోడ్డుపై వాహనాలను నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరుగుతుందని అన్నారు, రోడ్డుపై వాహనాలు నడిపే ప్రతి ఒక్క వ్యక్తి రూల్స్ ను పాటించి ఇతరులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా వాహనాలను నడపాలని సూచించారు. ఈ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా అతివేగం, అవగాహన లేని డ్రైవింగ్, బైక్‌పై విన్యాసాలు యువత ప్రాణాలను బలిగొంటున్నాయి. దీనికి తోడు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలను నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు.డ్రంకన్ డ్రైవ్, ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని అన్నారు త్రిబుల్ రైడింగ్ ట్రాఫిక్ పోలీస్ ట్రాఫిక్ సిగ్నల్ గురించి ప్రతి ఒక్కరికి వాటిపై పూర్తిస్థాయి అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని చెప్పారు.ఈకార్యక్రమం పోలీస్ సిబ్బందితో అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

● ఓటు వజ్రాయుధం ● ఎమ్మార్వో అంజయ్య



యాలాల మేజర్ న్యూస్ (జనవరి 25)ః మండలం కేంద్రంలో జాతీయ ఓటర్స్ దినోత్సవం సందర్భంగా ఎమ్మార్వో కార్యాలయం నుండి గ్రామం వరకు ర్యాలీగా తరలివెళ్లి మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకం.ప్రతి వ్యక్తి ఓటరుగా నమోదు చేసుకోవడం వల్ల నచ్చిన నాయకుడిని ఎన్నుకోవడానికి అవకాశం ఉంటుంది. ఓటు హక్కు వినియోగించుకోకపోతే ప్రజాస్వామ్యానికి చేటు చేసినట్లు అవుతుందిఅర్హులందరూ ఓటర్లుగా దరఖాస్తు చేసుకోవడమే గాక స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకునేలా నిర్వహిస్తోంది.జనవరి 25న జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. అర్హులైన పౌరులందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా కేంద్ర ఎన్నికల సంఘం నిరంతరాయంగా కొత్త ఓటర్ల నమోదు,మార్పులు,చేర్పులు, గుర్తింపు కార్డుల పంపిణీ చేపడుతోంది అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మార్వో నరేష్ గౌడ్,ఎంపీడీవో పుష్పలీల, ఎంఈఓ సుధాకర్ రెడ్డి,ఆర్ఐ శివ చరణ్ అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు అండగా నిలుస్తా

## బీఆర్ఎస్ యువనే త నందారం అశోక్ యాదవ్





ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 25) : పేద విద్యార్థులకు సహాయం చేయడానికి నిరంతరం ముందుటానని, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులను ప్రోత్సహించడానికి శాయశక్తులా పనిచేస్తానని పట్టణానికి చెందిన బీఆర్ఎస్ యువనేత నందారం అశోక్ యాదవ్ అన్నారు. శనివారం పట్టణంలోని చటాన్‌పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠ శాలలో చదువుకుంటున్న విద్యార్థిని, విద్యార్థులకు నందారం అశోక్ యాదవ్ ఉచితంగా షూ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు చాలావరకు పేద కుటుంబాలకు చెందినవారే ఉంటారని వారికి అన్ని విదాల సహకారం అందించడానికి సిద్దంగా ఉన్నానని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదువుకుని పాఠశాలతో పాటు కన్న తల్లితండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. ప్రతి ఒక్కరు రాజకీయాలకు అతీతంగా పేద విద్యార్థులకు చేయూతనిస్తే వారు అన్ని రంగాలను అదిపుచ్చుకునే అవకాశం కల్పించిన వారవుతామని అన్నారు. నేటి సమాజంలో ప్రైవేటు పాఠశాలలకు వె ల్లే విద్యార్థులను చూసి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు బాదపడకుండా ఉండడం కోసమే తాను ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఎంఈవో మనోహర్ విజ ప్తి మేరకు పాఠశాల గోడలకు నూతనంగా పెయింటింగ్ వేయిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన ఎంఈవో మనోహర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు సహాయం చేయాలనుకోవడం గొప్పవిషయమన్నారు. గతంలో కూడా నందారం అశోక్ యాదవ్ విద్యార్థులకు ఉచితంగా టై, బె ల్టులు, దుస్తులను అందించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, ఉపాధ్యాయులు కళావతి, భాగ్యలక్ష్మి, కౌన్సిలర్ ఆలోనిపల్లి శ్రీనివాస్ గౌడ్, నాయకులు పాండురంగారెడ్డి, కృష్ణారెడ్డి, శంకర్,పేపర్ శివ, జంగయ్య, పాలాది శ్రీను, జంగారెడ్డి, బాలయ్య, సుదర్శన్, హైమద్, కృష్ణయ్య, మాల మహేశ్, ప్రేమ్‌కుమార్, నాఇ, చరణ్ పాల్గొన్నారు.

# బీజేఎంసీ ఏడవ డివిజన్‌లో సమస్యల పరిష్కారంపై దృష్టి

## – కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 25) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని ఏడవ డివిజన్‌లో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రధాన ఎజెండాగా పని చేస్తున్నట్లు కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు. శనివారం కార్పోరేషన్ పరిధిలోని ఏడవ డివిజన్ పద్మశ్రీ హిల్స్, రాధానగర్, కేకే నగర్, తిరుమల గార్డెన్ కాలనీలో రూ.7 కోట్ల హెచ్‌ఎండీఏ నిధులతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను పర్యవేక్షించారు. అనంతరం రూ.5 లక్షలతో రాధానగర్ కాలనీలో ప్యాచ్‌వర్క్, ఇంకుడు గుంతల కార్యక్రమంలో కార్పొరేటర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను నిరంతరం తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. మంచినీరు, రోడ్లు, వీధిదీపాలు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి సమస్యలతో పాటు పార్కులు అన్ని సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతున్నట్లు వివరించారు. చేపడుతున్న పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యతను ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ తుర్కయంజాల్ మున్సిపాలిటీ నూతన అధ్యక్షునిగా ఎలిమినేటి నరసింహ రెడ్డి





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జనవరి 25) : పార్టీ కోసం కష్టపడి పని చేసే వారిని భారతీయ జనతా పార్టీ గుర్తిస్తుందని రంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి అన్నారు. శనివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ అధ్యక్షునిగా బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన ఎలిమినేటి నరసింహ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమానికి బొక్క నరసింహ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా బొక్క నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ హయాంలో భారతదేశం ఎంతగానో అభివృద్ధి చెందుతుందని, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను కాంగ్రెస్ పార్టీ విస్మరించి తీవ్ర అన్యాయం చేసిందన్నారు.కాంగ్రెస్ పార్టీ హయాంలో బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎంతగానో మోసపోయారన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కాలం గడిచిన తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసింది ఏమి లేదని, మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన పథకాలను అమలు చేయడంలో రేవంత్ రెడ్డి విఫలమయ్యారన్నారు.భారతీయ జనతా పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను నాయకులు, కార్యకర్తలు ప్రజలోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలన్నారు.బిజెపి పార్టీలో కష్టపడే వారికి ఉన్నతస్థాయిలో గుర్తింపు ఉంటుందని,పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పోరెడ్డి అర్జున్ రెడ్డి, పోరెడ్డి నరసింహారెడ్డి, బచ్చిగళ్ళ రమేష్, కొత్త రాంరెడ్డి, కందాల బల్దేవ్ రెడ్డి, కొండ్రు పురుషోత్తం,పలుస శ్రవణ్ గౌడ్, అర్జున్ గౌడ్, బండారి రణధీర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, బాలకృష్ణ గౌడ్, కుంభం శివకుమార్ గౌడ్, దార వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడు కొనింంటి శ్రీధర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

కొందుర్గు, మేజర్ న్యూస్ ( జనవరి 25 ) : మండల పరిధిలోని ముట్పూర్ గ్రామానికి చెందిన మృతుడు కొనింటి శ్రీదర్ కుటుంబానికి కాంగ్రెస్ నేతలు 26 వేలు ఆర్థిక సహాయాన్ని శనివారం అందజేశారు. సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలకు షాద్‌నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ అండగా ఉంటారని పేర్కొన్నారు. కీ.శే. శ్రీదర్ కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఆసరాగా ఉంటుందని భరోసానిచ్చారు. ఆయన భౌతికకాయనికి నివాళులు అర్పించారు.

## ఈత, తాటి వనం పెంచుటకు 5 ఎకరాల భూమి కేటాయించాలి

### మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు వినతిపత్రం



కందుకూరు,మేజర్‌న్యూస్ (జనవరి 25): కందుకూరు మండలంలో గౌడ కులస్తులు గీత వృత్తిపై ఆధారపడి జీవనోపాధి కొనసాగిస్తున్నామని మండలంలో5 ఎకరాల భూమిని కేటాయించాలని రాష్ట్ర రవాణ, బీసీ సంక్షేమ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం అందించారు. శనివారం మండలంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన మంత్రికి గౌడ సంఘం అధ్యక్షులు ఆనేగౌని పాండు గౌడ్,గౌడ కులస్తులతో కలిసి వినతిపత్రం అందించారు. మండల కేంద్రంలో గౌడ కులస్తులకు కమ్యూటిని భవనం కేటాయించాలని మంత్రిని కోరినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మహేష్ గౌడ్, సౌడపు శేఖర్‌గౌడ్,యుగేందర్ గౌడ్, ఇంద్రక ంటి రవిందర్ గౌడ్, ఆయిల సురేష్ గౌడ్, సౌడపు వెంకటేష్ గౌడ్, పోలేపల్లి భిక్ష పతిగౌడ్, సౌడపు శంకర్ గౌడ్, పాల్గొన్నారు.

## వరికుప్పల బక్కయ్యకు తల్లోజు ఆచారి, బిజెపి నేతల నివాళి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 25): మాడ్గుల మండల ఫిరోజ్‌నగర్ (పేట) గ్రామానికి చెందిన బిజెపి గ్రామకమిటి మాజీ అధ్యక్షులు వరికుప్పల రాములు తండ్రి బక్కయ్య గతకొంత కాలంగా అ నా రో గ్ య ం తో బాదపడుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడు. ఈమేరకు విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి, జాతీయ బీసికమీషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, బిజెపి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి దండు శ్రీనివాస్‌గౌడ్, సెన్సార్‌బోర్డు మాజీ సభ్యులు తిప్పిరెడ్డి రాంరెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు నల్లగాసుల పెద్దయ్యయాదవ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు కడారి జంగయ్యయాదవ్, బర్రె శ్రీశైలం, నాయకులు బుధవారం బక్కయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి రాములు, ఆయన కుటుంబీకులను ఓదార్చారు. అనంతరం నిర్వహించిన అంత్యక్రియల్లో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి గ్రామకమిటి అధ్యక్షులు యాతం వెంకటేష్‌యాదవ్, బిజెపి నాయకులు డేరంగుల కృష్ణ, కె.మహేష్ , గణేష్,, రాము, మహేష్,, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలి

### – కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాములయ్య



నందిగామ, మేజర్‌న్యూస్ (జనవరి 25): ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పన, సౌకర్యాల పెంపుకు పూర్వ విద్యార్థులు, స్వచ్చంద సంస్థలు కృషిచేసి పాఠశాలల బలోపేతానికి తోడ్పాటునందించాలని నందిగామ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండాల సాములయ్య అన్నారు.నందిగామ మండలం వెంకమ్మగూడ గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కాంగ్రెస్ సీనియర్ నేత సాములయ్య సొంత నిధులతో సమకూర్చిన యూనిఫాం పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ మేరకు గ్రామ మాజీ సర్పంచ్ బుయ్యని రజనీతవీరేందర్‌గౌడ్, మాజీ వార్డుసభ్యులు చిర్ర నర్సింహులు, కాంగ్రెస్ గ్రామకమిటి అధ్యక్షులు వడ్డే శ్రీను, యూత్ కాంగ్రెస్ గ్రామాధ్యక్షులు దేవేందర్, కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బుచ్చిలింగం, సతీష్,, కుమార్, శివనంది, రామయ్య, నారాయణ, గ్రామస్థులు, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అబద్ధపు మాటలతో ప్రజలను మోసం చేస్తున్న సీఎం రేవంత్

**● 6 గ్యారంటీలతో గద్దెనెక్కి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ● స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నందు వల్లే కాంగ్రెస్ పార్టీ ప్రజలను మరో మోసం ● టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీశైలం రెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ ఎస్ వీరేందర్ రెడ్డి**

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జనవరి 25)ః ప్రజా ప్రభుత్వ పాలన గ్రామసభలు, ఇంటింటికీ తిరిగి మూడు విడుతలుగా ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకున్నారని, కానీ ఇప్పటివరకు ఒక్క లబ్ధిదారునికి కూడా న్యాయం జరుగలేదని రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీశైలం రెడ్డి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరి పెట్ వీరేందర్ రెడ్డి విమర్శించారు. శనివారం తాండూరు పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నివాసం భారతీయ రాష్ట్ర సమితి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వం , గ్రామసభలు, ఇంటింటికీ తిరిగి మూడు విడుతలుగా ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకున్నారని, కానీ ఇప్పటివరకు ఒక్క లబ్ధిదారునికి కూడా న్యాయం జరుగలేదని విమర్శించారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని ప్రజలు ఆశలో ఉన్నారని చెప్పారు. ఏడాది కాలం పాటు రైతు భరోసా ఇవ్వలేదన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను ప్రజలు నిలదీస్తున్నారని చెప్పారు. రుణమాఫీ విషయంలో ముఖ్యమంత్రి, మంత్రుల మాటలకు పొంతన లేదని మండిపడ్డారు. గ్రామ సభలన్నీ అట్టర్ ఫ్లాప్ అయ్యాయని, ప్రభుత్వం ఫెయిల్ అయ్యిందని విమర్శించారు. మంత్రులు, ముఖ్యమంత్రి ఇతర రాష్ట్రాలకు పోయి నీతులు చెబుతున్నారని ఎద్దేవాచేశారు. దావోస్ పెట్టుబడులు శుద్ధ అబద్ధమని, రేవంత్ రెడ్డి మాటలన్నీ బోగస్ అని చెప్పారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి రేవంత్ రెడ్డి సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను అబద్ధపు మాటలతో మోసం చేస్తున్నాడని ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జిమ్మిక్కులు చేయాలని చూస్తున్నాడని మండిపడ్డారు. పోలీసులు, అధికారులను కార్యకర్తలుగా వాడుకుంటున్నారని చెప్పారు. ఇకనైనా హామీలన్నీ అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు.

**కాంగ్రెస్ నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారు**

చిల్లర మాటలు మాట్లాడే కాంగ్రెస్ నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారని తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లోనే ప్రజల తిరుగుబాటు ఎలా ఉంటుందో



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

కాంగ్రెస్‌కు తెలుస్తుందన్నారు. అబద్ధపు మాటలు, కుట్రలు, కుతంత్రాలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని అన్నారు.కేసీఆర్ ప్రభుత్వం ప్రారంభించిన అభివృద్ధి పనులకే మళ్లీ కొబ్బరికాయలు కొడుతున్నారని ఎద్దేవా చేశారు. గ్రామసభల్లో లబ్ధిదారులను ఎలా ఎంపిక చేస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇస్తామన్న హామీలు ఒక్కటి కూడా నెరవేరడం లేదని చెప్పారు.తాండూర్ మండలం లో ప్రజా పాలన కాదని, ప్రజా కంటక పాలన కొనసాగుతున్నదని విమర్శించారు. గ్రామాలను కనీసం మంచినీటి సరఫరా కూడా సరిగ్గా చేయడం లేదంటూ మండిపడ్డారు.

**రైతులను నిలువునా ముంచారుః**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు ఆత్మహత్య చేసుకున్నార అన్నారు. రైతు ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలేనని చెప్పారు. రుణమాఫీ అంటూ అనేక ఆశలు పెట్టి, రైతులను నిలువునా ముంచారని మండిపడ్డారు. రైతు భరోసా రూ.15 వేలు ఇస్తామని, ఇప్పుడు రూ.12 వేలే ఇస్తుమంటున్నారని విమర్శించారు. ఎగవేతలు, కోతలతో రేవంత్ సర్కారు ముందుకు పోతున్నదని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు కర్రుకాల్చి వాతపెడతారన్నారు. గ్రామ సభలు అట్టర్ ఫ్లాప్ అయ్యాయని అధికారులను ప్రజలు ఎక్కడికక్కడ నిలదీశారన్నారు. గ్రామ సభల్లో ఒక్క లబ్ధిదారుడినైనా ఎంపిక చేశారా అని ప్రశ్నించారు. పోలీసుల పహారాలో గ్రామసభలు నిర్వహిస్తారా అంటూ మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రాజప్ప గౌడ్, ప్రదీప్ రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు ఆర్ సి గౌడ్, మొగులప్ప, యాదయ్య, మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి, మాధవరెడ్డి, వసంత కుమార్, మధు, శంషుద్దీన్, హాసన్పటేల్,,ప్రశాంత్ గౌడ్, హేమంత్ కుమార్, రాకేష్ గౌడ్ జీవరత్నం, నరేష్, గౌడి వెంకటేశం టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# దశల వారిగా సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం శ్రీకారం

**– మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి**


మహిళా భవనాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 25) : ప్రభుత్వం దశలవారిగా ఎన్నికలలో ఇచ్చిన హామిల మేరకు ఆరుగ్యారంటీలను అమలుకు ప్రభుత్వం కృషి చేస్తుందని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ రాజీవ్ గృహకల్ప కాలనీ 10వ వార్డు పరిధిలో మున్సిపాలిటీ సాధారణ నిధులు దాదాపు 10లక్షలతో నిర్మించిన మహిళా భవనాన్ని శుక్రవారం స్థానిక కౌన్సిలర్ బాలగోని వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్‌లతో కలసి ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యునతికి కృషి చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, గతంలో


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి.

గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ గృహకల్ప కట్టించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని గుర్తు చేశారు. నిధుల కొరుతతో సంక్షేమ పథకాలు అమలు ఆలస్యం జరుగుతున్నా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రజల కోరిక మేరకు మున్సిపాలిటీలను గ్రేటర్ హైదరాబాద్‌లో కలపకుండా మున్సిపాలిటీలుగా ఉంచడానికి, లేద కార్పోరేషన్లు చేసే విధంగా ఆలోచించాలని త్వరలో ముఖ్యమంత్రిని కలువనున్నామని తెలిపారు.

అంతకుముందు టీపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తప్ప అభివృద్ధిలో, ప్రజా సమస్యల పరిష్కారానికి నాయకులు పార్టీలకు అతితంగా కలసి పోవాలని సూచించారు. నియోజకవర్గం అభివృద్ధికి ఐక్యతతో ముందుకు సాగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు బాలగోని బాల్‌రాజ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, మున్సిపాలిటీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, వార్డు నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

కొడంగల్, జనవరి 25 (మేజర్ న్యూస్): జాతీయ ఓటరు దినోత్సవాన్ని శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఉషశ్రీ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రతీ ఒక్కరూ ఓటు విలువ గురించి తెలుసుకొని ఎన్నికల్లో ఓటును డబ్బుకు అమ్ముకోకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం అధికారులు, సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణారెడ్డి, ఎంపీవో జైపాల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



జాతీయ ఓటరు దినోత్సవంలో ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీడీవో ఉషశ్రీ, అధికారులు, సిబ్బంది

## ప్రతి పౌరుడు ఓటు హక్కును విధిగా ఉపయోగించుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి

**● చౌడాపూర్ తహసిల్దార్ ప్రభులు**



చౌడాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 25)ః చౌడాపూర్ మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం రోజు ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండల తహసిల్దార్ ప్రభులు,సిబ్బంది,ఉపాధ్యాయ బృందంతో,విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రభులు మాట్లాడుతూ ప్రతి పౌరుడు విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్నికి నిలుస్తూ ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు వేసి అభివృద్ధికి అండగా నిలవాలని సూచించారు.

## ఐదేళ్లలో రూ.60కోట్లతో మున్సిపాలిటీ అభివృద్ధి

**– పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి**


సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 25) : ఐదేళ్ళలో కౌన్సిల్ ఐక్యతతో రూ.60కోట్ల నిధులతో మున్సిపాలిటీలో రోడ్డు, భవనాలు, డ్రైనేజీ, పారిశుధ్య పనులు చేయడం జరిగిందని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ చివరి సాధారణ సర్వసభ్య సమావేశం చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2కోట్ల 20లక్షల 87వేల రూపాయల నిధులతో పురపాలక సంఘంలో సీసీ కెమరాలు ఏర్పాటు, విలీన గ్రామాలలో పారిశుధ్య పనులకు, ప్రజా పాలన, స్టేషనరి కొనుగోలు, సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ పనులకు కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మాణించిందని అన్నారు. ఐదేళ్ళ అభివృద్ధిలో కౌన్సిల్ సభ్యులు, అధికారులు సిబ్బంది కలసి వచ్చిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కమిషనర్ వీరా రెడ్డి, కౌన్సిలర్లు గొంగళ్ళ మహేష్ కురుమ, నర్రి ధనలక్ష్మి కాశయ్య కురమ, చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, ఆకిటి శైలజ బాల్‌రెడ్డి, మెట్టు బాల్‌రెడ్డి, బాలగోని వెంకటేష్ గౌడ్, నల్లవెల్లి లక్ష్మి శేఖర్ ముదిరాజ్, బెజ్జంకి హరిప్రసాద్ రావు, సామల శ్రీలతా బుచ్చిరెడ్డి, సుర్వి రవీందర్ గౌడ్, అబ్బవతి సరిత స్వామి, సుర్వి సుధాలక్ష్మి శ్రీనివాస్ గౌడ్, బద్దం మమతా జగన్ మోహన్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు అక్రమ్ అలీ, దాసరి శంకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

**● తహసిల్దార్ మురళీధర్**


అవగాహన కల్పిస్తున్న అధికారులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 25)ః ప్రజాస్వామ్యంలో ప్రతిఒక్కరూ తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని మండల తహసిల్దార్ మురళీధర్,మండలవిద్యాధికారి హబీబ్ అహ్మద్ అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పునస్కరించుకొని శనివారం కుల్కచర్ల మండలకేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో అధికారులు, ఉపాధ్యాయులు,ప్రతిజ్ఞ చేసి ఓటు హక్కు పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఓ లు,ఉపాధ్యాయ బృందం, అధికారులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం

● 18 సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి ● జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి 25): ప్రజాస్వామ్య ములో ఓటు హక్కు వజ్రాయుధమని, 18 సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శనివారము వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో 15 వ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ నిర్వహి ంచారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా జిల్లా అధికారులు, విద్యార్థులు ఓటర్ల అందరిచే ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు అనంతరం 15 వ జాతీయ ఓటరు దినోత్సవము సందర్భంగా సమావేశము హాలు నందు ఏర్పాటు చేసిన సమావేశములో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని అందరు ఓటు హక్కు ప్రాధా న్యతను గుర్తించాలని, ప్రతి ఒక్కరు ఓటు హక్కుపై అవగాహనా కలిపించికోవాలని కలెక్టర్ సూచించారు. పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావడంతో పాటు, ఎన్నికల్లో విధిగా తమ ఓటు హక్కును వినియోగిం చుకోవాలని పిలుపు


ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

నిచ్చారు. 18 సంవత్సరాలు పూర్తి అయిన వారికీ ఓటు హక్కు కలిపిస్తూ ఎపిక్ కార్డ్స్ పంపిణి చేశారు. ప్రజాస్వామ్యములో 85 సంవత్సరాల నుండి ఓటు హక్కు వినియోగించుకున్న సీనియర్ సిటిజన్స్ కు ఈ సందర్భంగా సన్మానం చేసారు. ఓటరు అవగాహనా కార్యక్రమాలలో గెలుపొం దిన వారికీ సర్టిఫికేట్ లు ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రెవెన్యూ లింగ్యా నాయక్, సుదీర్ డిఆర్డీఓ శ్రీనివాస్, జిల్లా స్వీప్ అధికారి సత్తార్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు నేమత్ అలీ, అన్ని శాఖల అధికారులు, ఉద్యో గులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి

## షాద్‌నగర్ ఆర్‌డివో ఎస్ఆర్ సరిత

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 25): పద్దెనిమిది సంవత్సరాలు దాటిన యువతీ యువకులు తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటు హక్కు అనేది పౌరుల ప్రామాణిక హక్కు అని షాద్‌నగర్ ఆర్డీవో ఎస్ఆర్ సరిత అన్నారు. శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థులచే పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం నుండి ముఖ్యకూడలి వర కు నిర్వహించిన ర్యాలీని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటు హక్కు అనేది సగటు మనిషికి వజ్రాయుదంతో సమానమన్నారు. పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు విధిగా ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కోరారు. ఓటు హక్కు ప్రాముఖ్యతపై సమాజంలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. విద్యార్థులతో కలిసి జాతీయ రహదారి మీదుగా



ఓటరు దినోత్సవం సందర్భంగా ర్యాలీని ప్రారంభిస్తున్న ఆర్డీవో సరిత

పట్టణ ముఖ్య కూడలి వరకు ర్యాలీ నిర్వహించిన అధికారులు అక్కడే మానవ హారం నిర్వహించి ప్రతిజ చేయించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పార్థసారథి, ఎంఈవో మనోహర్, ట్రాఫిక్ సిఐ చంద్రశేఖర్, ఎన్నికల విధులు నిర్వహణలో ఉన్న డిప్యూటీ తహశీల్దార్ బాలవర్ధన్, డిప్యూటీ తహశీల్దార్ ఆనంద్, ఆర్ఐలు సలీమ్, రోజా తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా అర్హులందరూ ఓటు హక్కు కలిగి ఉండాలి

● అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి
● 15వ జాతీయ ఓటరు దినోత్సవం ఘనంగా నిర్వహణ



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

మేడ్చల్ జిల్లా, ప్రతినిధి మేజర్ న్యూస్ (జనవరి 25):
15వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డీఆర్ఓ హరిప్రియ ఆధ్వర్యంలో ఉద్యోగులతో ఓటరు ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీలో విద్యార్థులు, యువత, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి అర్హత కలిగిన వ్యక్తి ఓటు



హక్కును,నమోదు చేసుకొని, వినియోగించుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. 18 సంవత్సరాలు నిండిన వారు తమ సమీప పోలింగ్ కేంద్రంలో బిఎల్ఓని సంప్రదించి ఫారం-6 ద్వారా తమ పేరు నమోదు చేసుకోవాలని, ఓటర్ గుర్తింపు కార్డుకు ఆధార్ అనుసంధానం ఫారం-6బి ద్వారా చేయాలని సూచించారు.అర్హులందరూ తమ ఓటు హక్కును ప్రలోభాలకు లొంగకుండా వినియోగించి, ఉత్తమ ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడం ద్వారా ప్రాంత అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో లా - ఆఫీసర్ చంద్రావతి, జిల్లా భూసేకరణ అధికారి శంకర్ కుమార్, డీఆర్డీఓ సాంబశివరావు,ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఓటు హక్కుపై నిర్వహించిన రంగోలీ పోటీల విజేతలకు, స్వీప్ కార్యక్రమాలను విజయవంతంగా ప్రచారం చేసిన కళాకారులకు సర్టిఫికెట్లు, మెమెంటోలను అదనపు కలెక్టర్ అందజేసి, అభినందించారు.

# మీర్పేట్ కార్పొరేషన్లో చివరి రోజున వీడ్కోలు సమావేశం

బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 25):మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 46 డివిజన్లో కార్పొరేటర్లకు ఐదుమంది కో ఆప్షన్ సభ్యులకు శనివారం పదవి విరమణతో వీడ్కోలు సమా వేశం నిర్వహించారు. కార్పొరేటర్లు గా బాధ్యత స్వీకరించి 5 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం జరిగింది అందుకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మాజీ మంత్రి ప్రస్తుత మహేశ్వ రం నియోజకవర్గం శాసన సభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదగా శాలువాతో సత్కరించి పూల బొకే ఇచ్చే మేమెంటో ను బహుకరించి వీడ్కోలు తెలిపారు. కాలనీవాసులు మీర్పేట్ కార్పొరేషన్ పాలక అధికారులకు మేయర్ డిప్యూటీ మేయర్ కార్పొరేటర్ల అందరికి నాయకులకు ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు అని



ప్రజాప్రతినిధులు వీడ్కోలు సమావేశంలో తెలియజేశారు. ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే సవితమ్మతో ఆశీర్వాదం తీసుకున్నారు. ప్రజాసేవలో ఎల్లప్పుడూ ఉంటానని ఇలాంటి పదవులు వస్తుంటాయి పోతుంటాయి కానీ ఎల్లప్పుడూ నేను మీతో ఉంటానని అమే తెలియజేశారు.

# మేడ్చల్ కలెక్టరేట్‌లో 76వ గణతంత్ర వేడుకలకు రెడీ. సర్వం సిద్ధం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 25): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఆదివారం జరగనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని అధికారులు వెల్లడించారు.సభావేదిక నుండి సాంస్కృతిక కార్యక్రమాల వరకు అన్ని వివరాలు సక్రమంగా సిద్ధం చేశారు. వీఐపీలు, అధికారులు, మీడియా ప్రతినిధుల సౌకర్యాలు అలాగే విద్యార్థుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు పూర్తయ్యాయి. పతాకావిష్కరణ నుండి కార్యక్రమాల నిర్వాహణ వరకు ఎలాంటి లోటు లేకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు.

# లగచర్ల రైతులతో సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి 25): మల్టీ పర్పస్ ఇండస్ట్రియల్ పార్క్ కోసం అసైన్డ్ భూములకు సంబంధించి దుద్యాల మండలం లగ చెర్ల గ్రామ రైతులతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ చర్చలు నిర్వహించారు. శనివారము వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు లగచెర్ల గ్రామా రైతులతో భూసేకరణలో ఏవైనా అభ్యంతరాలు తదితర అంశాలపై సమావేశంలో కూలంకుశంగా చర్చించారు. ఈ రోజు మొత్తం 30 మంది రైతులు హాజరయ్యారు. దుద్యాల్ మండలం లగ చెర్ల గ్రామంలో ఉండే రైతులతో చర్చ నిర్వహించి రైతుల సమ్మతాన్ని పొందినట్లు కలెక్టర్ తెలిపారు. సమ్మతి అవార్డు పొందిన రైతులకు ఎకరానికి 20 లక్షలు, 150 గజాల ఇంటి స్థలములో ఇందిరమ్మ ఇల్లు, ఇంటికి ఒక ఉద్యోగం కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్, తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, గ్రంథాలయ చైర్మెన్ రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన హేమలతరాజుగౌడ్


మంఖాల్‌లో ఎస్సి కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభిస్తున్న హేమలతరాజుగౌడ్

మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 25): తుక్కుగూడ మున్సిపాలిటీలో శనివారం 8వ వార్డు మంఖాల్‌లో ఎస్సి కమ్యూనిటీ హాల్ ను కౌన్సిలర్ బాకీ విలస్‌తోకలిసి ఛైర్ పర్సన్ బరిగెల హేమలతరాజుగౌడ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా హేమలతరాజుగౌడ్ మాట్లాడుతూ... మౌళిక కల్పనకు కృషి చేస్తామని అన్నారు.సమస్యలు తమ దృష్టికి తెస్తే పరిష్కరిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎరుకల శివకుమార్ గౌడ్, తూర్పు అనిత జయరాజ్, కొప్పుల పద్మ శివయ్య గౌడ్,జపాల భావన సుధాకర్, రాజమోని రాజు ముదిరాజ్ నాయకులు రమగళ్ళ సామేల్,అక్కంగారి యాదయ్య, మాల యాదయ్య, పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి శుభాకాంక్షలు

● పథకాల సాఫల్యంతో గణతంత్ర దినోత్సవ స్ఫూర్తిని నింపాలి



వికారాబాద్ జిల్లా ప్రతినిది, మేజర్‌న్యూస్ (జనవరి 25): :తెలంగాణ ప్రజలకు ముఖ్యంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా లోని మేడ్చల్ - మల్కాజ్గిరి, రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో ప్రజలకు 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. ఈ గణ తంత్ర దినోత్సవం తెలంగాణ ప్రజల గుడెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో భాగమైన నాలుగు పథకాలు కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇల్లు మంజూరు, రైతు భరోసా తదితర కార్యక్రమాలను అమలు చేయబోతుంది. ప్రజలందరూ ప్రభుత్వం అందించే అభివృద్ధి, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని వాటి ఫలాల అభివృద్ధి, విజయాలతో రిపబ్లిక్ (గణతంత్ర )దినోత్సవ స్ఫూర్తిని కొనసాగించి తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్‌గా నిలవాలని ఆకాంక్షిస్తున్నాం.

# సంక్షేమ పథకాలకు సర్వం సిద్ధం

**● మేడ్చల్ జిల్లాలో 62,044 ధరఖాస్తులు... ● గ్రామ, వార్డు సభలు సక్సెస్ ● జిల్లా వ్యాప్తంగా 351 సభలు ● రేషన్ కార్డుల కోసం 33,435 దరఖాస్తులు ● ఇందిరమ్మ ఇళ్ల కోసం 27,086 ● రైతు భరోసా కోసం 378 ● ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం 1,245 దరఖాస్తులు దాఖలు**




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 25):** రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు, రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోసం నిర్వహించిన గ్రామ, వార్డుల సభలు మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలో విజయ వంతమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా ఈ నెల జనవరి 21 నుంచి 24 వరకు నాలుగు రోజుల ఈ సభలను నిర్వహించారు. జిల్లాలో 351 చోట్ల సభలను నిర్వహించారు. ఇందులో, గ్రామాలలో 62, అలాగే, అర్బన్ లో 289 వార్డు సభలను నిర్వహించారు. మేడ్చల్ నియోజక వర్గంలో మొత్తం 62 గ్రామ పంచాయతీలు, 9 మున్సిపాలిటీలు, 4 మునిసిపల్ కార్పోరేషన్లున్నాయి. అర్బన్ ప్రాంతంలో జీ.హెచ్.ఎం.సీ పరిధిలోనూ ఈ సభలను నిర్వహించారు.

**జిల్లాలో 62,044 దరఖాస్తులు దాఖలు:**

జిల్లాలో వివిధ పథకాల కోసం మొత్తం 62,044 మంది దరఖాస్తులు దాఖలు చేసుకున్నారు. వాటి వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లాలో నాలుగు రోజుల పాటు నిర్వహించిన గ్రామ, వార్డు సభల్లో మొత్తం 62,044 మంది వివిధ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో, రేషన్ కార్డుల కోసం 33,435 మంది, ఇందిరమ్మ ఇళ్ల కోసం 27,086 మంది, రైతు భరోసా కోసం 378 మంది, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కోసం 1,245 మంది దరఖాస్తు చేసుకున్నారు.

**26 నుంచి పథకాల అమలు:**

రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలను ఈ నెల 26 జనవరి, గణతంత్ర దినోత్సవం నుంచి ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా, జిల్లా యంత్రాంగం ఈ పథకాల మంజూరుకు సన్నాహాలు చేస్తోంది. జిల్లాలోని ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎన్నుకుని ఆ గ్రామంలో మధ్యాహ్నం కొంత మందికి ప్రొసీడింగ్స్ ఇవ్వటం ద్వారా పథకాలను అమలు చేయనున్నారు. ఉదయం గణతంత్ర దినోత్సవ వేడుక నిర్వహించిన అనంతరం మధ్యాహ్నం పథకాలను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# ప్రజల కోసం పనిచేసిన వారు ప్రజల గుండెలలో నిలిచిపోతారు

**- మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 25) : ప్రజల కోసం నిరంతరం పరితపించే ప్రజా ప్రతినిధులు ప్రజల గుండెలలో నిలిచిపోతారని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ కౌన్సిల్ పదవి కాలం ముగియడంతో శనివారం మున్సిపాలిటీ కార్యలయం ఆవరణలో వీడ్కోల్ సమావేశం చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో సుధీర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ....

ఐదేళ్ళలో మున్సిపాలిటీ అభివృద్ధికి కౌన్సిల్ చేసిన కృషి అభినందనీయమని అన్నారు. పదవులు ఉన్నా లేకున్నా ప్రజల కోసం పనిచేయాలని సూచించారు. అనంతరం కమిషనర్ వీరా రెడ్డి ఆధ్వర్యంలో కౌన్సిల్ సభ్యులను శాలువాలతో సత్కరించి జ్ఞానిపకలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కౌన్సిలర్లు గొంగళ్ళ మహేష్ కురుమ, నర్రి ధనలక్ష్మి కాశయ్య కురుమ, చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, ఆకిటి శైలజ బాల్‌రెడ్డి, మెట్టు బాల్‌రెడ్డి, బాలగోని వెంకటేష్ గౌడ్, బెజ్జంకి హరిప్రసాద్ రావు, సామల శ్రీలత బుచ్చిరెడ్డి, సుర్వి రవీందర్ గౌడ్, అబ్బవతి సరిత స్వామి, మోటుపల్లి పోచమ్మ శ్రీనివాస్, సుర్వి సుధాలక్ష్మీ శ్రీనివాస్ గౌడ్, బద్దం మమతా జగన్ మోహన్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు అక్రమ్ అలీ, దాసరి శంకర్, మేనేజర్ అంజన్ రెడ్డి, ఏఈ మహిపాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

**● ఎంపీడీవో మహేష్ బాబు, తహశీల్దార్ పురుషోత్తం**




.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వజ్రాయుధమని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగిం చుకోవడం అందరి బాధ్యత అని ఎంపీడీవో మహేష్ బాబు, తహశీల్దార్ పురుషోత్తం అన్నారు. శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం ను పురస్కరించుకొని దోమ మండల ప్రజా పరిషత్ కార్యాలయం అధికారులు రెవిన్యూ సిబ్బంది తో కలసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మహేష్ బాబు, తహశీల్దార్ పురుషోత్తం మాట్లాడుతూ... దేశంలో18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని, ప్రతి ఎన్నికలలో తమ ఓటు హక్కును విధిగా వినియోగిం చుకోవాలని సూచించారు. ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా రాజ్యాంగ స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయవచ్చన్నారు. ప్రపంచ దేశాలలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగం కలిగిన భారతదేశంలో ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరికి తెలియజేయాల్సిన బాధ్యత పౌరులుగా మనందరి పైనా ఉన్నదన్నారు. ప్రజలను చైతన్యం చేయడం, వారికి ఓటు విలువ గురించి అవగాహన కల్పించడం ద్వారా ప్రజలంతా ఓటర్లుగా నమోదు చేసుకునేలా కృషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యాధికారి వెంకట్, ఎంపీఓ సోమలింగం, ఉప తహశిల్దార్ నర్సింలు, ఆర్ ఐ లు సుదర్శన్, రామచంద్రరావు, పర్యవేక్షకులు నరేందర్, కార్యాలయ సిబ్బంది వెంకటయ్య, వెంకటేష్, యాదయ్య, అనసూయ, పద్మావతమ్మ, సురేష్,యాదయ్య, ఉమ తదితరులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటు వజ్రాయుధం

**● జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థుల ర్యాలీ**




ర్యాలీలో పాల్గొన్న మూడు చింతలపల్లి తాసిల్దార్ వెంకట నరసింహారెడ్డి

శామీర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 25): ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో వజ్రాయుధమని, ప్రతి పౌరుడు తన హక్కును వినియోగించుకోవాలని మూడు చింతలపల్లి మండల తాసిల్దార్ వెంకట నరసింహారెడ్డి పేర్కొన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రంలో విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ... 18 ఏళ్లు నిండిన ప్రతి పౌరుడు ఓటర్గా నమోదు చేసుకోవాలి. ప్రజాస్వామ్య బలం ఓటు హక్కులో ఉంది అని అన్నారు. అనంతరం రెవెన్యూ సిబ్బంది, స్థానిక నాయకులు, విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిటి నాగజ్యోతి, మాజీ సర్పంచ్ జాం రవి, ఉపసర్పంచ్ వంగా వెంకటరమణారెడ్డి, నాయకులు వంగ లక్ష్మారెడ్డి, రాజేంద్రప్రసాద్ గౌడ్, తూము వేణుగోపాల్, పంచాయతీ కార్యదర్శి రాజేందర్ రెడ్డి, బిల్ కలెక్టర్ భాను తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లాలో పథకాల ప్రారంభం

**● అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి**

**● మధ్యాహ్నం ఒంటి గంటలకు లాంఛనంగా ప్రారంభం**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 25): రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసా వంటి పథకాలను ఈ నెల 26న మధ్యాహ్నం ఒంటి గంటకు మేడ్చల్ జిల్లాలో ప్రారంభించనున్నట్లు అదనపు కలెక్టర్ డి.విజయేందర్ రెడ్డి తెలిపారు. జిల్లాలోని ఐదు రూరల్ మండలాల్లో లబ్ధిదారులకు ఈ పథకాలను అందించేందుకు మండలానికొక స్పెషల్ ఆఫీసర్‌ను నియమించినట్లు పేర్కొన్నారు. పథకాలు అందించే గ్రామాలు: సోమారం (మేడ్చల్ మండలం)పొన్నాల (శామీర్ పేట)కేశవరం (మూడు చింతలపల్లి)బోగారం (కీసర)ఘనపూర్ (ఘట్కేసర్)ఈ సమావేశంలో జిల్లా ఇంచార్జ్ డి.పి.ఆర్.వో స్వర్ణలత పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రయుధం

**జాతీయ ఓటరు దినోత్సవంలో తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్**



కొడంగల్, జనవరి 25 (మేజర్‌న్యూస్):

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని, ఓటు హక్కు విలువను ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలని తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్ అన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులతో కలిసి ర్యాలీతో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. తహసీల్దార్ మాట్లాడుతూ నోటుకు ఓటును అమ్ముకోకుండా సమర్థ పాలకులను ఎన్నుకునేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనే ఆయుధాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో సీనియర్ ఓటర్లకు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రాంరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, వీరేశ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి నుండి రుద్ర సహిత శత చండి యాగం

▶▶ 108 యజ్ఞగుండములతో చండీ యాగమునకు భారీ ఏర్పాట్లు ▶▶ లోక కళ్యాణార్థమై జరిగే మహా యాగములో పాత్రులు కావాలి ▶▶ శ్రీ మాత చండి ఉపాసకులు, పురోహితులు రేవల్లి రాజు శర్మ



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 25): రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం దాసర్లపల్లిలో శ్రీ మాత వేద విజ్ఞాన పరిషత్ కీర్తిశేశులు జనార్ధన్ శర్మ వ్యవసాయ క్షేత్రంలో శ్రీ రుద్ర సహిత శత చండి యాగంకు భారీ ఏర్పాట్లు చేశారు. నేటి నుంచి ఈనెల 28 వరకు 108 యజ్ఞ గుండములతో శత చండి యాగము చేయటుకు సంకల్పం జరిగింది. మొదటి రోజు ఆదివారం ఉదయం 8 గంటల నుండి వేద స్వస్తి, మహాగణపతి పూజ, పుణ్యాహవచనం, పంచగవ్య ప్రాశనం, గోపూ, ధ్వజారోహణం, యాగశాల ప్రవేశం, ఉదయం 10:30 గంటల నుండి108 గుండాలో శ్రీ రుద్ర సహిత చండీ యాగం ప్రారంభమవుతుంది. మధ్యాహ్నం రెండు గంటలకు అన్న ప్రసాద వితరణ, అనంతరం లక్ష్మీనర్సింహస్వామి కళ్యాణ సుదర్శనహోమం సాయం కాలం పూజలు జరుగుతాయి, సోమవారం రెండవ రోజు ఉదయం 8 గంటలకు పూజలు పారాయణలు విశేషంగా మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం ఉదయం 10:30 గంటలకు 108 గుండములతో శ్రీరుద్ర సహిత శత చండీయాగం ప్రారంభవమవుతుంది 2 గంటలకు అన్నదాన వితరణ అనంతరం శివపార్వతుల కళ్యాణం సాయంత్రం పూజలు, మూడవ రోజు మంగళవారం ఉదయం 6:30 గంటలకు పాతఃకాల పూజలు పారాయణలు ఉదయం 9 గంటల నుండి శ్రీరుద్ర సహిత చండీ యాగం ప్రారంభం అవుతుంది. మధ్యాహ్నం 1 గంటలకు పూర్ణాహుతి వేద ఆశ్వీరచనములు తీర్థ ప్రసాద తీర్థ ప్రసాద వితరణ జరగుతుంది.



★లోక కళ్యాణార్థమై జరగే మహాయాగములో పాల్గొనాలని బ్రహ్మ శ్రీ శ్రీ వేద పండితులు శ్రీ మాత చండి ఉపాసకులు రేపల్లి రాజు శర్మ తెలిపారు. ఈసందర్భంగా మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ... శ్రీమాత క్షేత్రంలో 2012 సంవత్సరం నుండి ప్రారంభమైన శ్రీచండీ హోమం జరుగుతూ...2025 సంవత్సరమునకు 150 నెలలు పూర్తి చేపుకుని 12 సంవత్సరాల పుష్కరకాలం పూజ చేసుకుని అమ్మవారి అనుగ్రహంలో 2025వ సంవత్సరంలో 108 శత చండీ యాగం చేయుటకు సంల్పం చేయడం జరిగిందని వివరించారు. ఎక్కడ జగన్మాత చండీ మాత ఆరాధన జరుగునో ఆ ప్రాంతం సస్యశామలంగా అలరారుతోందని రుర్భిక్షం కరువు కాటకాలు కష్టనష్టాలు దుఃఖం దరిదాపుల్లోకి రావని, సకల మన సంకల్పాలు కోరికలు నెరవేరుతాయని తెలిపారు. లోకకళ్యాణార్థమై జరిగే విశేషమైన మహాపుణ్యమైన మహాయాగంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆ జగన్మాత కృపకు పాత్రులు కాగలరని పురోహితులు రాజు శర్మ కోరారు.

## మల్లికార్జున స్వామి ఆలయానికి సిసి రోడ్డు మంజూరుకు ఎమ్మెల్యేకు వినతి



నందిగామ, మేజర్‌న్యూస్ (జనవరి 25): నందిగామ మండలం వెంకమ్మగూడ గ్రామసమీపంలోని మల్లికార్జునస్వామి ఆలయాన్ని సందర్శించే భక్తుల సౌకర్యార్థం సిసి రోడ్డు మంజూరుచేయాలని కోరుతూ శనివారం గ్రామ మాజీ సర్పంచ్ బుయ్యని రజనీతవీరేందర్‌గౌడ్, కాంగ్రెస్ సీనియర్‌నేత గుండాల సాములయ్యల ఆధ్వర్యంలో గ్రామస్థులు, కాంగ్రెస్ నాయకులు షాద్‌నగర్ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్రప్రభుత్వరంగసంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయానికి రాకపోకలు సాగించేందుకు వీలుగా సిసి రోడ్డు లేక భక్తులకు ఇబ్బంది ఎదురవుతున్నట్లు వారు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి ఆలయానికి సిసిరోడ్డు మంజూరుకు సంపూర్ణ సహకారం అందిస్తానని హామి ఇచ్చారు. ఆయనకు వినతిపత్రం అందజేసినవారిలో మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిర్ర నర్సింహులు, కాంగ్రెస్ గ్రామకమిటీ అధ్యక్షులు వడ్డె శ్రీను, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండాల వేణుగోపాల్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మొగిలిగిద్ద దేవేందర్, వీర శైవ సంఘం మండల అధ్యక్షులు శేఖరప్ప, ఆలయ పురోహితులు వీరేశం, సోమప్ప, రాజేష్, ఆలయ కమిటి చైర్మెన్ దరూర్ సతీష్, నాయకులు బుచ్చిలింగం, వడ్డె కృష్ణ, బండ మల్లేష్, గొర్లపల్లి రాజు, మొగిలిగిద్ద మాధవులు, ఇటికాల సురేష్, బండ గణేష్, బుయ్యని శ్రీకాంత్, ఇటికాల శ్రీను, గుండాల శేఖర్, ఎర్రోళ్ల సిద్దు, వీర శైవ సంఘం సభ్యులు, ఈశ్వరప్ప, శివనంది, మల్లేష్, శివకుమార్, మల్లేష్, మల్లప్ప, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమసంబంధం పెట్టుకుంటాడు...అంతమొందిస్తాడు



▶▶ పోలీసుల కళ్లుగప్పడానికి పక్క రాష్ట్రానికి వలస
▶▶ పెళ్లి చేసుకొమ్మన్నందుకే శివలీల హత్య
▶▶ లాడ్జీలో మహిళ శవం కేసులో నిందితుడి అరెస్టు
▶▶ వివరాలు వెల్లడించిన ఏసిపి ఎన్‌సిహెచ్ రంగస్వామి




షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 25) : అతగాడు చదివింది బీఏ డిగ్రీ, డిప్లొమా ఈసిఈ.. మంచిగా చదువుకున్న వాడు కావడంతో బుద్ధిమంతుడు అనుకుంటే పప్పులో కాలేసినట్లే..అతడి వ్యవహార శైలి నచ్చక ఇద్దరు ఆడపిల్లల సంతానం ఉన్నా కట్టుకున్న భార్యనే వదిలేసింది..అప్పటినుండి వితంతువులను టార్గెట్ గా ఎంచుకుని వారికి వల వేసి అక్రమ సంబంధం పెట్టుకుంటాడు. ఈ తరుణంలో వారు ఇతరులతో మాట్లాడుతున్నారని అనుమానం వచ్చినా..పెళ్లి చేసుకోమని వత్తిడి తెచ్చినా పక్కాగా స్కెచ్‌వేసి వారిని కానరాని లోకాలకు పంపిస్తాడు. తనపై పోలీసుల నిఘా ఎక్కువైందని గమనించి పక్క రాష్ట్రానికి వలస వచ్చిన ఐదు నెలల్లోనే మరో వితంత మహిళను హత్య చేసి పారిపోయిన అంతరాష్ట్ర నేరస్తున్ని షాద్‌నగర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. శనివారం పట్టణపోలీస్ స్టేషన్‌లో ఏసిపి ఎన్‌సిహెచ్ రంగస్వామి మీడియాకు వివరాలు వెల్లడించారు. జనవరి 20న పట్టణంలోని సంఘమేశ్వర లాడ్జిలోని గదిలో అనుమానాస్పద స్థితిలో మహిళ శవాన్ని గుర్తించిన నిర్వాహకులు పోలీసులకు సమాచారమిచ్చారు. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతురాలి వివరాలు సేకరించగా కందివనం గ్రామ పంచాయితీ పరిధిలోని పిట్టల గడ్డ గ్రామానికి చెందిన శివలీలగా గుర్తించారు. శివలీల భర్త చనిపోవడంతో ఆమె నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామంలో తన తల్లితండ్రుల వద్దే ఉంటుంది. అప్పటికే శివలీల కనిపించడం లేదంటూ ఆమె తండ్రి గోల్కొండ లక్ష్మయ్య నందిగామ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. తన కూతురు లాడ్జి గదిలో మృతిచెంది ఉందని తెలుసుకున్న లక్ష్మయ్య షాద్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు ఆదారంగా విచారణ చేపట్టిన పోలీసులు శివలీలను లాడ్జికి తీసుకువచ్చింది నందిగామ మండలం చేగూరు గ్రామంలోని కన్హాశాంతి వనంలో ఉన్న కెసిసి జూనియర్ కళాశాల వార్డెన్ గా పనిచేస్తున్న అంద్రి దేవదాసుగా గుర్తించారు. ఈ కోణంలో దర్యాప్తు జరిపిన పోలీసుల దృష్టికి మరెన్నో విషయాలు బయటపడ్డాయి.

వలస వచ్చి...కర్నూలు జిల్లా గోనెగండ్ల మండలం బండమీది అగ్రహారం గ్రామానికి చెందిన అంద్రి దేవదాసుకు గుంతకల్ కు చెందిన ఇంద్ర సుహాసినితో 2012లో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు ఆడ సంతానం. అయితే అంద్రి దేవదాసు వ్యవహారశైలి నచ్చక అతడి భార్య అతన్ని వదిలేసి పిల్లలతో కలసి పుట్టింటికి వెళ్లిపోయింది. ఈ తరువాత దేవదాసు బీఏ డిగ్రీతో పాటు ఈసిఈలో డిప్లొమో చేయడంతో కాంట్రాక్ట్ బేసిక్ జూనియర్ లైన్మెన్‌గా పనిచేసేవాడు. ఈ క్రమంలోనే 2021 సంవత్సరంలో కర్నూలు జిల్లాలోని బైలుప్పల గ్రామానికి చెందిన లక్ష్మి అనే మహిళతో పరిచయం పెంచుకుని అక్రమ సంబంధం పెట్టుకున్నాడు. కొంతకాలానికి లక్ష్మి ఇతరులతో మాట్లాడుతుందని అనుమానం పెంచుకున్న దేవదాసు తనని చంపాలనుకున్నాడు. లక్షిని తన మోటార్‌సైకిల్ పై ఎక్కించుకుని ఎవరూ లేని నిర్మానుశ్య ప్రదేశానికి తీసుకు వెళ్లి ఆమెను గొంతునులిమి హత్యచేసి, ఆమె



వద్ద ఉన్న బంగారు, వెండి వస్తువులు దొంగిలించి, ఆనవాలు లేకుండా చేయాలని పెట్రోల్‌పోసి తగలబెట్టాడు. ఈ కేసులో అతడిని పోలీసులు అరెస్టు చేసి ఆదోని జైలుకు తరలించారు. జైలునుండి తిరిగి వచ్చిన దేవదాసు 2023లో కర్నూల్ టౌన్‌లోని సిల్వర్‌జూబ్లీ కళాశాల దగ్గరలో ఉన్న టిఫిన్ సెంటర్‌లో ఉండే లక్ష్మితో పరిచయం పెంచుకుని అక్రమసంబంధం పెట్టుకున్నాడు. ఈ విషయం లక్ష్మి భర్త రమేశ్‌కు తెఇయడంతో వారిద్దరిని కలవనీయకపోవడంతో రమేశ్‌ను అంతమొందించేందుకు అతడిపై కత్తితో దాడి చేశాడు. ఈ కేసులో అరెస్టు అయి కర్నూలు జైలుకు పోయిన దేవదాసుపై అక్కడి పోలీస్ స్టేషన్‌లో రౌడీషీట్ ఓపెన్ చేశారు. పోలీసుల నిఘా అతనిపై ఎక్కువైందని ఇతర ప్రాంతానికి వెళ్లి బ్రతుకు దామని 2024 ఆగస్టులో దేవదాసు తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం చేగూరు గ్రామానికి వలస వచ్చి అక్కడ ఉన్న కన్హాశాంతి వనంలోని కెసిసి ఇంటర్ కళాశాల వార్డెన్‌గా పనికి కుదిరాడు. అప్పటికే కెసిసి కళాశాలలో హౌజ్ కీపింగ్ పనిచేస్తున్న శివలీలతో దేవదాసు పరిచయయం పెంచుకుని అక్రమ సంబంధం పెట్టుకున్నాడు. కాగా తనను పెళ్లి చేసుకోవాలని శివలీల వత్తిడి తేవడంతో జనవరి 20 షాద్‌నగర్‌కు పిలిచిన దేవదాసు అతని మోటార్ సైకిల్‌పై తీసుకువచ్చి పట్టణంలోని సంఘమేశ్వర లాడ్జిలో గదిని అద్దెకు తీసుకున్నాడు. గదలోనికి వెల్లిన తరువాత శివలీలను స్కార్ఫ్‌తో మొడచుట్టి భలవంతంగా హత్యచేశాడు. అనంతరం ఆమె ఒంటిపై ఉన్న బంగారు, వెండి వస్తువులను తీసుకుని లాడ్జి గదికి తాళం వేసి బైక్‌పై పారిపోయాడు. సాంకేతిక ఆదారాలతో నిందితున్ని పట్టుకున్న పోలీసులు అతని నుండి 3 మాసాల బరువుగల రెండు బంగారు కమ్మలు, వెండికాళ్ల పట్టీలు, ద్విచక్ర వాహనం, మొబైల్‌ఫోన్‌ను స్వాదీనం చేసుకుని, శనివారం నిందితున్ని రిమాండ్‌కు తరలించారు. సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మహంతి పర్యవేక్షణలో శంషాబాద్ డిసిపి రాజేష్, అడిషనల్ డిసిపి రామ్‌కుమార్, షాద్‌నగర్ ఏసిపి ఎన్‌సిహెచ్ రంగస్వామి ఆద్వర్యంలో విచారణ అధికారి పట్టణ సిఐ విజయ్‌కుమార్, ఎస్ఐ బలరామ్, సిబ్బంది జాకీర్, కరుణాకర్, నరేందర్, రాజేష్, సాయిచంద్ర, రఫీలు చాకచక్యంగా వ్యవహరించి నిందితుడిని పట్టుకున్నారని, ఉన్నతాదికారుల ద్వారా వారికి తగిన రివార్డులు అందిస్తామని ఏసిపి తెలిపారు.

## నందిగామలో ఇందిరమ్మ మోడల్ హౌజ్ నిర్మాణానికి శ్రీకారం



నందిగామ, మేజర్‌న్యూస్ (జనవరి 25):ఇండ్లులేని నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరుచేయనున్న ఇందిరమ్మ మోడల్ హౌజ్ నిర్మాణానికి నందిగామ మండల కేంద్రంలో శనివారం అధికారులు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా నిర్మాణ దశలో ఉన్న ఎంపిడిఓ కార్యాలయం పక్కనే మోడల్ హౌస్ కొరకు కేటాయించిన స్థలంలో అధికారులు మార్కింగ్ ఇచ్చి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డి.ఇ షాకీర్, ఏ.ఇ కరుణాకర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి కొమ్ము కృష్ణ, ఏఎంసి డైరెక్టర్ చాకలి నర్సింహులు, కాంగ్రెస్ నాయకులు బొమ్మగల నర్సింహులు, శివగళ్ళ సత్తిపండు, ఎర్రగారి రమేష్, చించేటి శివగౌడ్, గంగిశెట్టి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికురాలి కుటుంబానికి ఏఎంసి మాజీ చైర్మన్ ఆర్థిక సహాయం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 25): మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామపంచాయతిలో పారిశుధ్య కార్మికురాలిగా పనిచేసే పడాఇల సుగుణమ్మ భర్త పడాల మైసయ్య గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ ఈనెల 18న మృతిచెందాడు. ఈ మేరకు విషయం తెలుసుకున్న మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి స్థానిక కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి శుక్రవారం మృతుడి కుటుంబీకులను పరామర్శించి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట యూత్ కాంగ్రెస్ నాయకులు జెనిగెల దుర్గాప్రసాద్‌యాదవ్, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు ఉన్నారు.

# మీ ప్రేమాభిమానాలు మరింత బాధ్యత కల్పించాయి

- మున్సిపల్ చైర్మన్ చంద్రా రెడ్డి
- ఘనంగా మున్సిపల్ కౌన్సిలర్ల ఆత్మీయ అభినందన సన్మాన సభ

కీసర,మేజర్ న్యూస్ (జనవరి,25):నాగారం మున్సిపాలిటీ 17వ వార్డు పరిధిలోని కాలనీ అసోసియేషన్స్ వారు నాగారం మున్సిపల్ కౌన్సిల్ పదవీకాలం ముగుస్తున్న సందర్భంగా వారి సేవలకు గుర్తుగా సత్యనారాయణ కాలనీ కమ్యూనిటీ హాల్లో ఆత్మీయ అభినందన సన్మాన సభను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సభ ముఖ్య అతిథి చైర్మన్ చంద్రా రెడ్డి మాట్లాడుతూ: "మున్సిపల్ కౌన్సిల్ సభ్యులుగా మా సేవా కాలంలో మీ అందరి సహకారం మా విజయానికి ప్రధానంగా పనిచేసింది. కాలనీల అభివృద్ధి కోసం చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఉపయోగపడటం మాకు సంతృప్తినిచ్చింది. మీ ప్రేమాభిమానాలు మాకు మరింత బాధ్యతను కల్పించాయి," అని మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. అలాగే, "మీరు చేసిన ఈ ఘన సన్మానం మాకు ఉత్తేజాన్ని, స్ఫూర్తిని అందిస్తోంది," అని తెలిపారు.

**ప్రజలకు మెరుగైన వసతులు : కాలనీల అధ్యక్షులు**

కాలనీల అధ్యక్షులు మాట్లాడుతూ, "మున్సిపల్ కౌన్సిల్ చేసిన సేవలు కాలనీల అభివృద్ధికి దోహదపడి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించాయి. మీ కృషి ఫలితంగా నాగారం మున్సిపాలిటీ నూతన శిఖరాలకు చేరింది," అని కాలనీల ప్రతినిధులు అన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, అలాగే మున్సిపాలి



టీ పరిధిలోని కౌన్సిలర్లు, కో- ఆప్షన్ సభ్యులు, కాలనీల అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, రాజశేఖర్, శ్యాంసుందర్, బాలయ్య, సదానందంలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇతర ముఖ్యులు గౌస్, పుండరీకం వెంకటేశం, కావేరి, మోహన్ రావు, అమరేందర్, రవీందర్, భాను చరణ్ బాల్ రెడ్డి, ఎల్లారెడ్డి, కిషోర్, త్యాగరాజు, వెంకటేష్, దామోదర్ రెడ్డి, భాస్కర్ తదితరులు ఉన్నారు. సభలో సభ్యులు తమ అనుభవాలను పంచుకుంటూ, కౌన్సిల్ చేసిన సేవలను ప్రశంసిస్తూ, వారికి ఘనంగా సన్మానం అందజేశారు.



# రైతు భరోసాకు దరఖాస్తులు



దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 25): 2025 జనవరి 1 తేదీ వరకు కొత్తగా వచ్చిన పాస్ పుస్తకాలు వచ్చిన రైతులు రైతు భరోసా కు దరఖాస్తు చేసుకోవాలని దోమ వ్యవసాయ అధికారి ప్రభాకర్ రావు సూచించారు. దరఖాస్తుదారుని పట్టాదారు పాస్ పుస్తకంతో పాటు ఆధార్ కార్డు, ఎన్రోల్మెంట్ ఫామ్, బ్యాంకు ఖాతా బుక్ జిరాక్స్ లను సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు ఈనెల 30 వరకు అందజేయాలని ఆయన పేర్కొన్నారు. ఎవరైనా బ్యాంకు ఖాతా మార్పులు చేసుకోవాలని ఉంటే వారు కూడా దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ అధికారి తెలియజేశారు.

# సీఎం పర్యటనను జయప్రదం చేయాలి

**శంకర్‌నాయక్, మున్సిపల్ కౌన్సిలర్**



కొడంగల్, జనవరి 25 (మేజర్ న్యూస్): డాక్టర్ బీఆర్.అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అమలు జరిగి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులను ప్రారంభించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డి కొడంగల్ నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్ తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం 1 గంటలకు కోస్గి మండలంలోని చంద్రవంచ గ్రామంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాలను లాంఛనంగా ప్రారంభించనుండటంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# పూర్వ విద్యార్థులు చూపిన సత్సంకల్పం

- ప్రతి ఒక్కరికీ ఆదర్శ ప్రాయం
- చీర్యాల జడ్పిహెచెస్ విద్యార్థుల ఉదారత
- కీ,శే. నర్సింహ కుటుంబానికి ఆర్థిక సహాయం – ఆపన్న హస్తం

కీసర, మేజర్ న్యూస్(జనవరి 25):చీర్యాల జడ్పిహెచెస్ 1999–2000 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు తమ మిత్రత్వంతో మానవత్వానికి గొప్ప ఉదాహరణగా నిలిచారు. తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషుడు నర్సింహ గారు 01.01.2025న అనారోగ్యంతో కన్నుమూశారు. ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆయన కుటుంబానికి మిత్రులందరూ ఏకమై, రూ. 40,000/- ఆర్థిక సహాయం అందించి ఆపన్నహస్తమయ్యారు.

ఈ సంఘటన మిత్రత్వం మరియు మానవతా విలువలను సజీవంగా ప్రదర్శిస్తోంది. బాధలో ఉన్నప్పుడు సాయం చేయడమే అసలైన మిత్రత్వం అన్న సందేశాన్ని ఈ ఉదార చర్య అందరికి తెలియజేస్తోంది. ఇలాంటి సంఘటనలు సమాజంలో మానవత్వం మరియు సహకార భావాన్ని పెంపొందించడంలో సహాయ



కారిగా ఉంటాయి. పూర్వ విద్యార్థులు చూపిన ఈ సత్సంకల్పం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయంగా నిలుస్తుంది. "స్నేహం మానవతా విలువల కీర్తి" అన్న అర్థాన్ని ఈ ఘటన మరింత బలపరుస్తోంది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సింగిరెడ్డి భాస్కర్ రెడ్డి, కొండల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బాలకృష్ణ, పవన్ కుమార్ రెడ్డి, నాగరాజు, రమేష్, రాజు, శ్రీనివాస్, రాఘవేందర్, బక్కయ్య, కుమార్, మహేష్, సాదిక్ భాషా, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జతీయ ఓటరు దినోత్సవం




జాతీయ ఓటరు దినోత్సవంలో మాట్లాడుతున్న ఎంఈవో హరిలాల్

బొంరాస్‌పేట్, జనవరి 25 (మేజర్‌న్యూస్): జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా శనివారం బొంరాస్‌పేట్ జిల్లా పరిషత్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో హరిలాల్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రయుధం లాంటిందని, 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. పాఠశాల సాంఘీక శాస్త్ర ఉపాధ్యాఁడు రమేశ్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఓటును అమ్ముకోకుండా రాజ్యాంగ పరిరక్షణకు తోడ్పాటును అందించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా కీసర అరేకటిక సంఘం 15వ వార్షికోత్సవం

- 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణతో మరో మైలు రాయి

కీసర,మేజర్ న్యూస్ (జనవరి, 25): కీసర మండలం అరేకటిక సంఘం వారి 15వ వార్షికోత్సవ వేడుకలు మరియు 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కందాడి అంజిరెడ్డి మరియు రమేష్ గుప్తాలు కార్యక్రమానికి ప్రాధాన్యతను పెంచారు. ముఖ్యఅతిథులు తమ ప్రసంగంలో పేర్కొంటూ అరేకటిక సంఘం సమాజానికి అందిస్తున్న సేవలు అనితరసాధ్య మని, నాణ్యమైన మాంసం సరఫరాతో ప్రజల ఆరోగ్యానికి తోడ్పడుతున్న సంఘం కృషిని హృదయపూర్వకంగా అభినందించారు. ఈ తరహా సంఘాలు మరింత విస్తరించి సామాజిక సంక్షేమానికి దోహదపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం కీసర మండల అధ్యక్షులు రాంజీ మరియు ప్రధాన కార్యదర్శి చందూలాల్‌ల ఆధ్వర్యంలో మరింత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు లక్ష్మణ్, సతీష్, రామ్ లాల్, గణేష్, నర్సింగ్, సాయికిరణ్, ఆంజనేయులు, తిలక్, హరికృష్ణ, కిషన్, భజరంగ్ లాల్, తిరుపతి లాల్, బన్సీలాల్, రాజు తదితరులు. సంఘ సభ్యుల సమక్షంలో వేడుక విజయవం



తంగా ముగిసింది. కీసర ప్రాంతంలో అరేకటిక సంఘం నిర్వహించిన ఆవిష్కరణ కార్యక్రమం ప్రజల నుంచి విశేష ఆదరణ పొందింది.



# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- యూత్ కాంగ్రెస్ నాయకులు



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 25): మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని కొడంగల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ మరియు దౌల్తాబాద్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఓలిగిరి మహిపాల్ పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో హెచ్ఎం శ్రీహరి రెడ్డి మాజీ ఉప్ప సర్పంచ్ కుర్మనీ సరోజ కృష్ణ శివరాం సింగ్ గోపాల్ రవి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అరుల్లైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

**దోమ మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వర్త్య సురేష్**

దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 25): అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని దోమ మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వర్త్య సురేష్ పేర్కొన్నారు. శనివారం ఒక ప్రకటనలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలతో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ చేసిన తప్పులను సరిదిద్దుతూ ప్రజా ప్రభుత్వంగా పాలన కొనసాగిస్తుందని అన్నారు. జాబితాలో పేర్లు లేని వారు సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని, ఎవరూ ఆందోళన చెందవద్దని వారు అన్నారు.



# మాతృదేవోభవ అనాధాశ్రమంలో 150 మంది అనాధలకు విశేష అన్నదానం



బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 25): కీర్తిశేషులు మర్రి ముత్యం రెడ్డి కీర్తిశేషులు మర్రి పెంటమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు భాగ్యనగర్ సహకార బ్యాంకు చైర్మన్ మర్రి నరసింహారెడ్డి వారి కుటుంబ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాథర్ గుల్ లోని మాతృదేవోభవ అనాధాశ్రమంలో 150 మంది అనాధలకు విశేష అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాతృదేవోభవ అనాధ ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టిగా చేస్తున్న సేవలను గుర్తు చేస్తూ కన్న తల్లిదండ్రులకే బుక్కెడు అన్నం పెట్టని ఈ రోజుల్లో ఎవరో కూడా తెలియని అనాధలను చేరదీసి ఆశ్రయం కల్పించడం అనేది గొప్ప మనసు ఉన్న వారికి మాత్రమే సాధ్యమని అన్నారు. గట్టుగిరిని ప్రేరణగా తీసుకొని శనివారం తల్లిదండ్రుల జ్ఞాపకార్థం 150 మందికి అన్న దాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్రి నరసింహారెడ్డి వారి కుటుంబ సభ్యులు తదితరులుపాల్గొన్నారు.

# పలు డివిజన్లో అభివృద్ధి కార్యక్రమాలు



బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 25): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లో 4వ,14వ,15వ,19వ,31వ లలో అభివృద్ధి సీసీ రోడ్లు డ్రైనేజీ కార్యక్రమాలను టిపిసిసి ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... త్వరగతిగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు చూడాలని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి,సంరెడ్డి స్వప్న వెంకటరెడ్డి, జెనిగా భారతమ్మ కొమురయ్య యాదవ్, వివిధ పార్టీల నాయకులు బొర్ర జగన్ రెడ్డి, రామోజీ శ్రీశైలం చారి,ఎర్ర జైహింద్,జెనిగే శ్రీనివాస్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు విలువైంది



చేవెళ్ల, మేజర్న్యూస్(జనవరి 25) :ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ఎంతో విలువైందని తహసీల్దార్ కృష్ణయ్య, సీఐ భూపాల్శ్రీధర్, ఎంఈవో పురన్దాస్ అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా శనివారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో చేవెళ్ల పట్టణ కేంద్రంలో ర్యాలీ నిర్వహించి ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధంలాంటిదన్నారు. 18ఏళ్లుపైబడిన వారంతా ఓటు హక్కు కలిగి ఉండాలన్నారు. ఓటు ద్వారా మంచి నాయకున్ని ఎన్నుకోవాలని సూచించారు. ఓటర్లు ఎట్టి పరిస్థితుల్లో ప్రలోభాలకు లొంగొద్దన్నారు. అనంతరం సీనియర్ సిటిజన్ పూలమాల, శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు అత్తెల్లి అనంత్రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ తదితరులు ఉన్నారు.

# నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం

**- మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్**



గండిపేట్, మేజర్న్యూస్ (జనవరి 25) : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యతను కల్పిస్తున్నామని మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని మంచిరేవులలో మల్టీ ఫంక్షన్హాల్ను మున్సిపల్ చైర్మెన్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పనులు చేపడుతున్న తీరును అధికారులు అడిగి తెలుసుకున్నారు. మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ ప్రజల కోసం అందుబాటులోకి త్వరలోనే తీసుకురావడం జరుగుతుందని అన్నారు. రూ.4.5 కోట్లతో ఈ ఫంక్షన్ హాల్ను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అందించేందుకు చొరవ చూపుతున్నట్లు వెల్లడించారు. ఈ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ అందుబాటులోకి రానున్న నేపథ్యంలో సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు డీఈఈ నరేష్, ఏఈ శ్రీనివాస్, కాంట్రాక్టర్ అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేఎంసీ 13 వ వార్డులో సమస్యల పరిష్కారానికి చర్యలు

**- కార్పొరేటర్ రావులకోళ్ల మాలతీ నాగరాజ్**



గండిపేట్, మేజర్న్యూస్ (జనవరి 25): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 13 వ వార్డు అభివృద్ధికి చొరవ తీసుకుంటున్నట్లు కార్పొరేటర్ రావులకోళ్ల మాలతీ నాగరాజ్ అన్నారు. శనివారం వార్డు పరిధిలోని వెస్టెండ్ కాలనీ పార్కు సీసీ రోడ్లు, హిమగిరినగర్, సీసీ రోడ్లు, యూజీడీ చంద్రయ్య కాలనీ సీసీ రోడ్లను రూ.69 లక్షలతో నిధులతో ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. మంచినీరు, రోడ్లు, వీధిదీపాలు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి పనులతో పాటు అన్ని సమస్యలను దశలవారిగా పరిష్కరిస్తున్నామన్నారు. ప్రణాళికబద్ధంగా పనులను చేపడుతున్నామని వివరించారు. కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఎక్కడ తగ్గకుండా పని చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శాంతికుమార్, నగ్మల్ సింగ్, భువనేశ్వరి, పద్మావతి, సుధాకర్, కృష్ణ రాజు, భీమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విదేశీ పర్యటన ముగించుకొని నగరానికి వచ్చిన సీఎం రేవంత్రెడ్డికి స్వాగతం పలికిన బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్



గండిపేట్, మేజర్న్యూస్ (జనవరి 25) : సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోవడం ఖాయమని రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధిని కాంక్షిస్తూ దావోస్ పర్యటనకు వెళ్లిన రాష్ట్రానికి తిరిగి వచ్చిన సీఎం రేవంత్రెడ్డిని రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కలిసి ఆహ్వానించారు. ఈ మేరకు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్రెడ్డి రాష్ట్ర అభివృద్ధిని కాంక్షిస్తూ విదేశీ పర్యటనకు వెళ్లినట్లు తెలిపారు. వేల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకువచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకెళ్తున్నారని వివరించారు. కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి సాధ్యమవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం



కడ్తాల్, మేజర్న్యూస్ (జనవరి 25): కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన ఇద్దరు బాధితులకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ట్రస్ట్ అధినేత, కడ్తాల్ మాజీ జడ్పిటిసి, లంబాడహక్కుల పోరాటసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్నాయక్ 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ మేరకు కడ్తాల్ మండల కేంద్ర ఒకు చెందిన గురిగల్ల శేఖర్ గతకొంత కాలంగా పక్షవాతం జబ్బుతో బాధపడుతున్నాడు. ఈ మేరకు విషయం తెలుసుకున్న దశరథ్నాయక్ శనివారం గురిగల్ల శేఖర్ను పరామర్శించి ఆరోగ్యపరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం శేఖర్ వైద్యఖర్చుల నిమిత్తం తన కుమారుడి స్మారకార్థం ఏర్పాటుచేసిన జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మాజీ జడ్పిటిసి దశరథ్నాయక్ 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా కడ్తాల్కు చెందిన పరికుప్పల కృష్ణయ్య కుమార్తె దీపిక గత కొన్ని రోజులుగా మానసికస్థితి బాగాలేక అనేక ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలుసుకున్న మాజీ జడ్పిటిసి కడ్తాల్ మాజీ సర్పంచ్, సర్పంచ్ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మీనర్సింహ్మారెడ్డి, స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి కృష్ణయ్యను పరామర్శించి, ఆయన కుమార్తె వైద్యఖర్చుల నిమిత్తం తన జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా కడ్తాల్ గ్రామకమిటి అధ్యక్షులు, మాజీ ఉప సర్పంచ్ కడారి రామకృష్ణ 10వేల రూపాయలు, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ వెంకటేష్ మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్, ఏఎమ్సి మాజీ డైరెక్టర్ లాయక్అలీ, నాయకులు నర్సింహ్మ, రామచంద్రయ్య , వెంకటేష్, పాండు, మహేష్ ,అంజి, శ్రీకాంత్, రాజు, కరుణాకర్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్టాపణోత్సవాలకు టాస్క్ సిఓఓకు గౌడసంఘం నేతల ఆహ్వానం



ఆమనగల్లు, మేజర్న్యూస్ (జనవరి 25): ఆమనగల్లు పట్టణ సమీపంలోని కంఠమహేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఈనెల 30, 31 తేదిలలో పబ్బతి ఆంజనేయస్వామి, సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ విగ్రహాల ప్రతిష్టాపణోత్సవాలను నిర్వహించనున్నట్లు తాలూకా గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, కంఠమేశ్వరస్వామి దేవాలయకమిటి చైర్మన్ చుక్క అల్లాజి గౌడ్ తెలిపారు. ఈ మేరకు విగ్రహప్రతిష్టాపణోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరుతూ శనివారం టాస్క్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్రెడ్డిని కలిసి ఆహ్వానించినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు ఆమనగల్లు పట్టణానికి చెందిన గౌడసంక్షేమ సంఘం, కంఠమహేశ్వరస్వామి ఆలయకమిటి సభ్యులతో కలిసి సుంకిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి ఉత్సవాలకు ఆహ్వానించినట్లు అల్లాజీగౌడ్ వివరించారు. ఆహ్వానించినవారిలో గౌడసంక్షేమ సంఘం, కంఠమహేశ్వరస్వామి ఆలయకమిటి సభ్యులు దేవాలయ కమిటీ ఉపాధ్యక్షులు పల్లె నారాయణగౌడ్, దూసకంటి యాదయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి గంగా రవీందర్గౌడ్, ఆమనగల్ మున్సిపాలిటీ గౌడ సంఘం అధ్యక్షులు గజ్జ వెంకటయ్య గౌడ్ , గౌరవాధ్యక్షురాలు గజ్జ యాదమ్మ, దేవాలయ కమిటీ ఆర్థిక కార్యదర్శి గజ్జ పెద్ద బాలకృష్ణ గౌడ్, ఆమనగల్లు మండల గౌడ సం సంఘం అధ్యక్షులు చుక్క నిరంజన్ గౌడ్, ఆమనగల్లు మున్సిపాలిటీ గౌడ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి గోదా సతీష్గౌడ్ , సభ్యులు గజ్జ నర్సింహ్మగౌడ్, గుండ్రాతి నరేష్ గౌడ్, గజ్జే రాఘవేందర్ గౌడ్, గజ్జ కేశవులుగౌడ్, గజ్జ నిరంజన్, గజ్జ కుమార్గౌడ్, ముకురాల శివ, గజ్జ అల్లాజీ, పల్లె శ్రీధర్, గజ్జ మోహన్ తదితరులు పాల్గొన్నారని అల్లాజీగౌడ్ తెలిపారు.

సూర్య
www.suryaa.com



## పోగొట్టుకున్న మొబైల్‌ఫోన్ అందజేత



బొంరాస్‌పేట్, జనవరి 25 (మేజర్‌న్యూస్): పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను ఎస్సై అబ్దుల్ రవూఫ్ అందించారు. బొంరాస్‌పేట్ మండలంలోని మేడిగడ్డ తండాకు చెందిన మూడవత్ గణేశ్ ఇటీవలే తన మొబైల్‌ఫోన్ పోగొట్టుకుపోయిందని ఫిర్యాదు చేయడంతో సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి శనివారం బాధితుడికి ఫోన్‌ను అందించినట్లు ఎస్సై తెలిపారు.

## రోడ్డు భద్రతపై అవగాహన




విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై అబ్దుల్ రవూఫ్

బొంరాస్‌పేట్, జనవరి 25 (మేజర్ న్యూస్): రోడ్డు భద్రతపై ఎస్సై అబ్దుల్ రవూఫ్ అవగాహన కల్పించారు. శనివారం బొంరాస్‌పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. రోడ్డు భద్రత నియమాలపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో హరిలాల్, పాఠశాల సిబ్బంది మల్లికార్జున్, అనిల్‌కుమార్, రామక్రిష్ణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు ప్రాముఖ్యతను గుర్తించాలి



ఓటరు దినోత్సవంలో ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు

బొంరాస్‌పేట్, జనవరి 25 (మేజర్‌న్యూస్): ప్రజాస్వామ్యంలో ఓటు ప్రాముఖ్యతను గుర్తించాలని ఎంపీడీవో వెంకన్‌గౌడ్, తహసీల్దార్ కిషన్‌నాయక్ అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని స్థానిక ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల ఆవరణలో శనివారం నిర్వహించారు. సిబ్బంది, గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఎన్నికల్లో ఓటర్లు ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.

## తాసిల్దార్ పుట్టినరోజు సందర్భంగా శాలువా సత్కారం



శామీర్‌పేట్ మేజర్‌న్యూస్ (జనవరి 25)ః శామీర్ పేట మండలం తాసిల్దార్ యాదగిరి రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా శనివారం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తాళ్ల జగదీష్ గౌడ్, టి. శ్రావణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం : కల్వకుర్తి ఆర్డిఓ శ్రీను




ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జనవరి 25): ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధమని, ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని కల్వకుర్తి ఆర్డీవో శ్రీను కోరారు. జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆమనగల్లు పట్టణంలో శనివారం అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ చేసి ఓటు అవశ్యకతపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదని ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, కౌన్సిలర్ చెన్నకేశవులు, తహసిల్దార్ సి.హెచ్ లలిత, ఎంఈఓ పాండు, ఆర్ ఐ చెన్నకేశవులు, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం దగ్గర జాతీయ జెండా ఆవిష్కరణ

బొంరాస్‌పేట్, జనవరి 25 (మేజర్‌న్యూస్): గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం దగ్గర ఉదయం 8:30 గంటలకు జాతీయ జెండాను ఆవిష్కరించనున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్ తెలిపారు. కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.



దోమ మండల పరిధిలో ని పోతిరెడ్డిపల్లి గ్రామంలో శనివారం నాడు వీధి కుక్కల దాడికి జింక మృతి. ఫారెస్టు అధికారులకు సమాచారం ఇచ్చిన గ్రామస్తులు... దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 25)ః

## ఐలాబాద్ తండ విద్యార్థులకు టై, బెల్ట్, ఐడి కార్డ్ పంపిణీ

- ఎంపీడీవో మహేష్ బాబు



దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 25)ః ఐలాబాద్ తండ గ్రామానికి చెందినరెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ఐ) అయినా తులసి రామ్ ముందుకు వచ్చి విద్యార్థిని విద్యార్థులకు టై బెల్ట్ ఐడి కార్డులు ఇవ్వడానికి దాతగా తన వంతు సహకారం చేయడం జరిగింది. వారికి పాఠశాల తరఫున విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రుల తరఫున మండల మండల విద్యాధికారి వెంకట్ అభినందనలు తెలుపుతూ ఇలాంటి దాతల సహకారంతో పాఠశాల అభివృద్ధిని చేయడంలో ఎప్పుడు ముందుండాలని కోరడం జరిగింది. ఈకార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య సేవలు అభినందనీయం...

### పీర్జాదిగూడ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్

మేడిపల్లి ,మేజర్ న్యూస్ (జనవరి 25 ):పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ అన్నారు. ఈ మేరకు శనివారం నగర పాలక సంస్థ 17వ డివిజన్ మారుతీనగర్లోని మిని ఛాంపియన్స్ డే కేర్. ప్రీ ప్రైమరీ స్కూల్ నిర్వహకులు. రిషి కేర్ ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉచిత వైద్య శిబిరాల్లో ముందస్తు ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకోవడం వల్ల సకాలంలో వ్యాధి నిర్ధారణ జరుగుతుందని.. తద్వారా సరైన సమయంలో చికిత్స పొందవచ్చునన్నారు. అనంతరం శిబిరానికి వచ్చిన ప్రజలకు వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మెడిసిన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మారుతీనగర్



కాలనీ అధ్యక్షుడు కృష్ణ, పొన్నం చిరంజీవి. డివిజన్లోని వివిధ కాలనీల అధ్యక్ష, కార్యదర్శులు, కాలనీ ప్రతినిధులు, మిని ఛాంపియన్స్ డే కేర్ ప్రీ ప్రైమరీ స్కూల్ నిర్వహకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలి

బొంరాస్‌పేట్, జనవరి 25 (మేజర్‌న్యూస్): ప్రభుత్వ సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల పథకాలను ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డి కోస్గి మండలంలోని చంద్రవంచ గ్రామంలో లాంఛనంగా ప్రారంభించనున్నట్లు బొంరాస్‌పేట్, దుద్యాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సిములుగౌడ్, ఆవుటి శేఖర్ తెలిపారు. పథకాలను ప్రారంభించేందుకు ఆదివారం మధ్యాహ్నం 1 గంటలకు చంద్రవంచ గ్రామానికి సీఎం రేవంత్‌రెడ్డి రానున్న నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## సీపీఐ సర్వసభ్య సమావేశం విజయవంతం చేయాలి



చేవెళ్ల, మేజర్ న్యూస్ (జనవరి 25) ఃఈనెల 28న కేజీఆర్ గార్డెన్‌లో సీపీఐ నియోజ కవర్గ స్థాయి సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. శనివారం చేవెళ్లలోని అతిథి గృహంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఈనెల 28న చేవెళ్లలోని కేజీఆర్ గార్డెన్‌లో సీపీఐ నియోజకవర్గస్థాయి సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేటి సాంబశివరావు హాజరవుతున్నారని, పార్టీ నాయకులు, ప్రజాసంఘాలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈసమావేశంలో ఎంఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభులింగం, మండల కార్యదర్శి సత్తిరెడ్డి, మొయినాబాద్‌మండల కార్యదర్శి శ్రీనివాస్, శంకర్‌పల్లి మండల కార్యదర్శి సుదీర్, షాబాద్ కార్యదర్శి జంగయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, బీకేఎంయూ జిల్లా అధ్యక్షులు అంజయ్య, మండల మహిళా అధ్యక్షురాలు మంజుల, మండల సహాయ కార్యదర్శి మక్బుల్, మండల అధ్యక్షులు శివ, శ్యాం ఉన్నారు.

## రవీందర్‌గౌడ్‌కు గౌరవ డాక్టరేట్ ప్రధానం




శంకర్‌పల్లి, మేజర్‌న్యూస్(జనవరి 25) ఃమీర్జగూడ తాజా మాజీ సర్పంచ్ జి.రవీందర్‌గౌడ్ సేవలను కెనడాకు చెందిన బ్రోమిటోన్ అంతర్జాతీయ విశ్వవిద్యాలయం గుర్తించి కర్ణాటకలోని బెంగుళూర్ పట్టణంలో శనివారం గౌరవ డాక్టరేట్ అందజేశారు. విశ్వవిద్యాలయం ఇంచార్జీ ప్రతినిధులు, రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి శివప్ప, సురేష్‌గుప్తా రవీందర్‌గౌడ్‌కు పట్టా పత్రం అందజేశారు. రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం మీర్జగూడ అభివృద్ధిని మూడు నెలల క్రితం విశ్వవిద్యాలయ బృందం సందర్శించి ఊరిలో అభివృద్ధి తీరును పరిశీలించారు. గ్రామంలో కల్పించిన కనీస వసతులు, రోడ్డు అభివృద్ధి పనులు, ప్రజలకు అందుతున్న సహాయ సహకారాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాభివృద్ధితో పాటు సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడిగా జిల్లాలో కోట్ల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. దీంతో రవీందర్‌గౌడ్‌కు డాక్టరేట్ అందించాలని ఎంపిక చేశారు. సమాజాభివృద్ధికి సహకరించిన రవీందర్‌గౌడ్ పనితీరు అభినందనీయమని అతిథులు అభినందించారు. ఈసందర్భంగా డా.రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ.... అవార్డులు అభరణం ముఖ్యం కాదని, ఈ అవార్డు మరింత బాధ్యత పెంచుతుందన్నారు. ఈ అవార్డు అందించినందుకు విశ్వవిద్యాలయం ప్రతినిధులకు ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు. తోటి వారికి సహాయం అందించడమే తన లక్ష్యమన్నారు. మానవ సేవే మాధవ సేవ అన్నారు.